# తెలంగాణలో ఈ నెల 20 నుంచి భారీ వర్షాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ఈ నెల 20 నుంచి 23 వరకు నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు 'పసుపు' రంగు హెచ్చరికలు జారీ చేసింది. నేడు, రేపు కూడా రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు పడనున్నట్లు పేర్కొంది. బంగాళాఖాతంలో 19వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, అది దక్షిణ ఒడిశా- ఉత్తరాంధ్ర తీరాల వైపు కదులుతుందని అంచనా వేస్తున్నారు.

## పెన్ పవర్ తెలంగాణ రౌండప్



### ఆ స్థలాలు 22-ఎ జాబితా నుంచి
# తొలగించండి...!

**మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్ వినతిపత్రం..**

- 22-ఎ జాబితాలో పద్మానగర్, మారుతి నగర్ వాసుల ఇబ్బందులు..
- కాలనీ వాసులతో కలిసి వినతిపత్రం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్..
- అర్హత ఉన్న స్థలాల రికార్డులు, ఆధారాలు పరిశీలించి జాబితా నుంచి విముక్తికి విజ్ఞప్తి..
- గత ప్రభుత్వంలో అన్ని ఆధారాలు ఉన్నా '22-ఎ'లో చేర్చారని ఆయన విమర్శలు..
- సంబంధిత స్థలాలు పరిశీలించాలని ఆర్డీవో, ఎమ్మార్వోకు కలెక్టర్ సూచన..
- సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, శ్రీశైలంగౌడ్‌కు ప్రజల కృతజ్ఞతలు..

వివరాలు 4లో..



డాక్టర్ ప్రీతీరెడ్డి జన్మదిన వేడుకల్లో.. ఫ్లెక్సీల చించివేతపై ప్రెస్‌మీట్..

**ఫ్లెక్సీ చించివేత.. గులాబీ శ్రేణుల్లో అంతర్గత రగడకు సంకేతమా..?**

పుట్టినరోజు ఫ్లెక్సీలతో మొదలైన ఈ వివాదం ఇప్పుడు బీఆర్ఎస్ స్థానిక రాజకీయాల్లో అంతర్గత విభేదాలు, నాయకత్వంపై ఆధిపత్య పోరు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై చర్చకు తెరలేపింది..ఫ్లెక్సీల్లో ఫొటోలు లేకపోవడం ఒక రాజకీయ అభ్యంతరంగా ఉండొచ్చు. కానీ దానికి ప్రతిస్పందనగా ఫ్లెక్సీలు చించివేయడం మాత్రం ఈ వ్యవహారాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది.. పార్టీ క్రమశిక్షణ పేరుతో వ్యక్తిగత కార్యక్రమాలపై ఆంక్షలేంటి..? విభేదాలకు పరిష్కారం చర్చించుకోవడమా..? చించివేతలా..? ప్రీతిరెడ్డి రాజకీయ భవిష్యత్తుపై ఎవరికైనా భయం ఉందా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. మొత్తానికి ప్రీతిరెడ్డి పుట్టినరోజు వేడుకల ఫ్లెక్సీల వివాదం కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరతీసింది. ఫ్లెక్సీలను ఎవరు చించారన్నది తేలడంతోపాటు, ఈ వ్యవహారం వెనుక అసలు కారణం ఏమిటన్నది కూడా వెలుగులోకి రావాల్సి ఉంది





ప్రీతీరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కుటుంబ సభ్యుల ఫొటోలతో ఫ్లెక్సీ..

# ఫ్లెక్సీ చించారు... రగడ పెంచారు..!

**కనీసం నాయకురాలు కూడా కాదు..**

కుత్బుల్లాపూర్‌లో మరో ప్రశ్న కూడా ప్రజల్లో చర్చకు వస్తోంది.. డాక్టర్ ప్రీతిరెడ్డి ప్రస్తుతం ఎలాంటి అధికారిక పార్టీ పదవిలో లేరు.. ఆమె పుట్టినరోజు కార్యక్రమం పార్టీ కార్యక్రమం కాదని స్వయంగా చెబుతున్నారు.. అలాంటప్పుడు ఆమె అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై ఇంతటి రాజకీయ రగడ ఎందుకు..? ఫొటోలు ఎవరెవరివి ఉండాలన్న అంశంపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యక్తులతో మాట్లాడి పరిష్కరించుకోవచ్చని, కానీ ఫ్లెక్సీలు చించివేయడం ద్వారా వివాదాన్ని మరింత పెద్దదిగా చేయడమే అంటూ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..

**ప్రీతిరెడ్డి పుట్టినరోజు బ్యానర్లపై..! గులాబీ శ్రేణుల అభ్యంతరాలు..! ఎందుకో..?**



- ఫొటోలు లేవంట ఫ్లెక్సీలు చించారంట..!రాజకీయ రంగు పులుముకున్న వివాదం..!
- ఫ్లెక్సీలు చించగలరు నా మనోబలాన్ని దెబ్బతీయలేరన్న ప్రీతి..
- మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఫ్లెక్సీల చించివేతపై రాజకీయ దుమారం..!

- పీతిరెడ్డి ఫ్లెక్సీల చించివేత వెనుక ఎవరి హస్తం..? గులాబీ శ్రేణుల్లో గుబులు..?
- పుట్టినరోజు ఫ్లెక్సీల్లో కుటుంబ సభ్యులే కదా ఈ చించివేతల అరాచకం ఏంటి..?
- బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదు, అయినా ఈ ఫొటోల పంచాయితీ..!
- కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు లేవంటూ గులాబీ నేతల ఆగ్రహం..! ఇదేమైనా ప్రోటోకాలా..?
- ప్రీతిరెడ్డి రాజకీయ ఎంట్రీపై ఊహాగానాలు.. ఈ అనాలోచిత చేష్టలు బ్రేక్ వేసేందుకేనా..?
- అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై ఇంత రాద్ధాంతం ఎందుకు..?
- ప్రీతిరెడ్డి పుట్టినరోజు వేడుకలపై రాజకీయ దుమారం..! అసలు టార్గెట్ ఎవరు..?

-6 లో







కీసర పోలీస్ స్టేషన్‌లో ఏసీబీకి పట్టుబడిన ఎస్ఐ, సిఐ..

- ఓ కేసులో స్టేషన్ బెయిల్ ఇప్పిస్తానంటూ రూ.10 లక్షలు డిమాండ్..!
- రూ.5 లక్షలకు డీల్.. ఆ లంచం నగదుతో ఉన్నపళంగా పట్టుబడిన ఎస్ఐ జ్ఞానేందర్..!
- స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఇన్‌స్పెక్టర్ అర్కపల్లి అంజనేయులు సూచనల మేరకేనన్న ఎస్ఐ..
- సెప్టెంబర్ 16న(మొన్న)రాత్రి 11.25 గంటల సమయంలో ఏసీబీ సిటీ రేంజ్-ట్రాప్..
- ఈ వ్యవహారంలో కీసర ఇన్‌స్పెక్టర్ అంజనేయులు పాత్రపైనా ఏసీబీ కేసు..
- ఇద్దరినీ నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు..

# రూ.5 లక్షల లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన పోలీసులు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 17:** కీసర పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో స్టేషన్ బెయిల్ ఇప్పించడంతో పాటు ఫిర్యాదుదారుడు, అతని స్నేహితుడిని వేధించకుండా చూస్తానంటూ రూ.5 లక్షల లంచం తీసుకుంటున్న కీసర ఎస్ఐ ద్యాప జ్ఞానేందర్‌రెడ్డి ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. సెప్టెంబర్ 16న రాత్రి 11.25 గంటల సమయంలో ఏసీబీ సిటీ రేంజ్-1 అధికారులు ఈ ట్రాప్ నిర్వహించారు.. ఏసీబీ అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం.. కీసర పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌హెచ్‌ఓ అర్కపల్లి అంజనేయులు(ఏఓ-1 సూచనల మేరకు, ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి (ఏఓ-2) లంచం డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.. ఫిర్యాదుదారుడికి, అతని స్నేహితుడికి సంబంధించిన ఇప్పటికే నమోదైన కేసులో స్టేషన్ బెయిల్ మంజూరు చేయడం, పోలీసుల వేధింపులు లేకుండా చూడడం కోసం ఈ మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది.. ఫిర్యాదుదారుడి నుంచి రూ.5 లక్షలు స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డిని ఉన్నపళంగా పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచే రూ.5 లక్షల లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ వెల్లడించింది. ఈ వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్ అర్కపల్లి అంజనేయులును కూడా ఆరోపితుడిగా చేర్చింది.. ఇద్దరు అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా, లాభాపేక్ష పొందేందుకు, విధులు దుర్వినియోగం పరిచినట్లు ఏసీబీ టీమ్ పత్రికా ప్రకటనలో పేర్కొంది.. అనంతరం ఇద్దరినీ నాంపల్లిలోని ఎస్‌పిఈ అండ్ ఏసీబీ కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించి, కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ తెలిపింది..

# ప్రజాపాలనతోనే సమగ్ర అభివృద్ధి..!



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను అభివృద్ధి దిశగా ముందంజలో నిలపాలి..
- ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు సందేశం..

- తెలంగాణ పోరాట యోధుల త్యాగాలు నేటి స్వేచ్ఛకు పునాది..!
- సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరేలా చర్యలు..
- మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత..
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాల అమలు..
- ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు..
- మహిళలు, చిన్నారుల భద్రతకు 'టీ-సేఫ్' వంటి కార్యక్రమాలు..
- సంక్షేమంతో పాటు సమతుల్య అభివృద్ధే లక్ష్యంగా సమిష్టి కృషి చేయాలి..

-5 లో

# నిజాంపేట్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం..

**నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన దినం సెప్టెంబర్ 17..**



- బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ..
- మోదీ జన్మదినం సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు..
- విమోచన పోరాట అమర వీరులకు ఘన నివాళులు..
- తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరంపై పిలుపు..
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..

-7 లో



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మాజీ ఎమ్మెల్యేతో కాలనీ అసోసియేషన్ సభ్యులు..



మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలం గౌడ్..

## ఆ స్థలాలు 22-ఎ జాబితా నుంచి

# తొలగించండి...!

### మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్ వినతిపత్రం..

- 22-ఎ జాబితాలో పద్మానగర్, మారుతి నగర్ వాసుల ఇబ్బందులు..
- కాలనీ వాసులతో కలిసి వినతిపత్రం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్..
- అర్హత ఉన్న స్థలాల రికార్డులు, ఆధారాలు పరిశీలించి జాబితా నుంచి విముక్తికి విజ్ఞప్తి..
- గత ప్రభుత్వంలో అన్ని ఆధారాలు ఉన్నా '22-ఎ'లో చేర్చారని ఆయన విమర్శలు..
- సంబంధిత స్థలాలు పరిశీలించాలని ఆర్డీవో, ఎమ్మార్వోకు కలెక్టర్ సూచన..
- సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, శ్రీశైలంగౌడ్‌కు ప్రజల కృతజ్ఞతలు..



జిల్లా కలెక్టర్ మను చౌదరికి, వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 17:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని పద్మానగర్, మారుతినగర్ కాలనీలకు చెందిన ఇళ్ల స్థలాలను 22-ఎ ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన అంశాన్ని పరిష్కరించి, అర్హత కలిగిన స్థలాలను ఆ జాబితా నుంచి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కోరారు. ఈ మేరకు కాలనీ వాసులతో ఆయన జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం సమర్పించారు..ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పద్మానగర్, మారుతినగర్ కాలనీల్లోని పలు ఇళ్ల స్థలాలు 22-ఎ నిషేధిత జాబితాలో ఉండటంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆయా స్థలాలకు సంబంధించిన రికార్డులు, ఆధారాలు, అనుమతులను సమగ్రంగా పరిశీలించి, న్యాయపరంగా అర్హత ఉన్న స్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు..గత ప్రభుత్వ హయాంలో 22-జాబితాలో చేర్చిన భూముల వివరాలను కూడా సమగ్రంగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అర్హత ఉన్న భూములను గుర్తించి నిషేధిత జాబితా నుంచి తొలగించడం ద్వారా ఆయా కాలనీల ప్రజలకు న్యాయం చేకూరుతుందని అన్నారు..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో, పలు కాలనీ వాసులతో మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్..

## ఆధారాలు ఉన్నప్పటికీ 22-ఎలో చేర్చారు..

తమకు అన్ని రకాల అనుమతులు, ఆధారాలు ఉన్నప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పద్మానగర్, మారుతినగర్ కాలనీలకు చెందిన ఇళ్ల స్థలాలను 22- జాబితాలో చేర్చారని, ప్రజలు ఆవేదన చెందుతున్నట్టు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆరోపించారు.. ఈ కారణంగా కాలనీ వాసులు తమ స్థలాలపై లావాదేవీలు నిర్వహించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఆయన ఆరోపణలు చేశారు.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అసెంబ్లీలో ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, న్యాయపరంగా అర్హత ఉన్న స్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించడంపై శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.. కాలనీ వాసుల వినతిపై జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.. సంబంధిత ఆర్డీవో, ఎమ్మార్వో లకు ఆయా స్థలాలకు సంబంధించిన వివరాలను పరిశీలించి, నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.. దీంతో కాలనీ వాసులు తమ సమస్య పరిష్కారమవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసినట్టు, మాజీ ఎమ్మెల్యే, స్పష్టం చేశారు.. అనంతరం తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, జిల్లా కలెక్టర్ మను చౌదరికి పద్మానగర్, మారుతినగర్ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు

# 2004 వరకు ఒక్క ఎకరాలేని కేసీఆర్‌కు రూ.వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?



### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** 'తనకు ఒక్క ఎకరం కూడా భూమి లేదని 2004 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ పేర్కొన్నారు. సున్నా ఎకరాల నుంచి రూ.వేల కోట్ల విలువైన ఆస్తులకు ఆయన ఎలా ఎదిగారు?' అంటూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 'ఎక్స్'లో ప్రశ్నించారు. 'తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ భూములు భారీగా పెరిగిన విషయం ఎన్నికల అఫిడవిట్‌తో స్పష్టమవుతోంది. భారాస పాలనలో ఉద్యమకారులకు అప్పులే మిగిలాయి. పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ దబాయిస్తున్నారు.. అయితే, నాటి ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ తప్పులు రాసి మోసం చేశారా? లేక ప్రజలకు మీరు అబద్ధాలు చెబుతున్నారా?' అని మంత్రి ప్రశ్నించారు.

**నాడు ఎకరా మాత్రమే ఉందన్న కేటీఆర్**

2009 ఎన్నికల అఫిడవిట్‌లో ఎకరా మాత్రమే ఉందని తెలిపిన కేటీఆర్‌కు రూ.వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని పొంగులేటి మరో పోస్టులో ప్రశ్నించారు. 'ఏళ్ల తరబడి కేటీఆర్ తన అమెరికా సక్సెస్ గురించి గొప్పలు చెబుతున్నారు. చిన్నప్పటి నుంచే తనకు వందల ఎకరాల భూములు ఉన్నాయని కూడా చెప్పుకొంటున్నారు. కానీ, ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ మాత్రం అసలు నిజాన్ని చెబుతోంది. అధికారం అండగా ధరణిని ఆయుధంగా చేసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఆధారాలతో వారి భూ దోపిడీని ఎండగట్టారు. కుటుంబ పాలనలో అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకున్న కేటీఆర్ ఇప్పుడు నీతులు చెబుతున్నారు' అని మంత్రి పేర్కొన్నారు.



- తెలంగాణ పోరాట యోధుల త్యాగాలు నేటి స్వేచ్ఛకు పునాది..!
- సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరేలా చర్యలు..
- మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత..
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాల అమలు..
- ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు..
- మహిళలు, చిన్నారుల భద్రతకు 'టీ-సేఫ్' వంటి కార్యక్రమాలు..
- సంక్షేమంతో పాటు సమతుల్య అభివృద్ధే లక్ష్యంగా సమిష్టి కృషి చేయాలి..



# ప్రజాపాలనతోనే సమగ్ర అభివృద్ధి..!

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను అభివృద్ధి దిశగా ముందంజలో నిలపాలి..
- ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు సందేశం..




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 17:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి కేశవరావు ప్రసంగించారు.. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించేందుకు ఎందరో మహనీయులు చేసిన అసమాన త్యాగాలే నేటి తెలంగాణకు పునాది అని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధిలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను ముందంజలో నిలిపేందుకు అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ మను చౌదరి, జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని కేశవరావు ప్రశంసించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు..

## మహిళలు, చిన్నారుల భద్రతకు 'టీ-సేఫ్'..

మహిళలు, చిన్నారుల భద్రతకు ఉపయోగపడేలా 'టీ-సేఫ్' యాప్ వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని కేశవరావు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం, సాయుధ, రైతాంగ పోరాటాల స్ఫూర్తితో అధికారులు, ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి సంక్షేమం, సమతుల్య అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ నర్సింహులు యాదవ్, ఆర్టీఏ కమిటీ సభ్యుడు జైపాల్ రెడ్డి, డీఆర్వో మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత-పేదల సంక్షేమానికి ప్రాధాన్యత..

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు అవకాశాలు కల్పించడం, అంగన్‌వాడీ వ్యవస్థను సమర్థంగా నిర్వహించడం వంటి చర్యలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కేశవరావు వివరించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా, రేషన్ కార్డుల పంపిణీ, అభయహస్తం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు..





# రాత్రి మిగిలిన చికెన్ బిర్యానీ వడ్డింపు.. 42 మంది విద్యార్థులకు అస్వస్థత

**హైదరాబాద్ పెన్ పవర్:** ఓ ఉపాధ్యాయుడి నిర్వాకంతో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోనికలాన్ ఉన్నత పాఠశాలలో 42 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇక్కడి ఉపాధ్యాయుడు వెంకటేశం మనవడి జన్మదిన వేడుక బుధవారం రాత్రి సంగారెడ్డిలో నిర్వహించారు. ఇందుకోసం వండిన చికెన్ బిర్యానీ మిగలగా... గురువారం ఆయన పాఠశాలకు తీసుకొచ్చి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వడ్డించారు. సుమారు 50 మంది విద్యార్థులు ఆ బిర్యానీ తిన్నారు. వారిలో 42 మందికి వాంతులు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు స్పందించి విద్యార్థులను ఆసుపత్రులకు తరలించారు. సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో 25 మంది, ప్రైవేటు ఆసుపత్రిలో ఆరుగురు, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 11 మందికి చికిత్సలు అందిస్తున్నారు. బాధిత పిల్లలంతా 6 నుంచి 14ఏళ్ల లోపు వారే కావడంతో ఫుడ్ పాయిజన్ వల్ల తొందరగా అస్వస్థతకు గురయ్యారని వైద్యులు తెలిపారు. విద్యార్థులు సురక్షితంగా ఉన్నట్లు తల్లిదండ్రులకు భరోసా కల్పించారు.

**అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి దామోదర్**

విద్యార్థులకు అస్వస్థత సమాచారం అందిన వెంటనే వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను అప్రమత్తం చేశారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి.. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారిణి లలితాదేవి... ఆసుపత్రులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనకు కారణమైన ఉపాధ్యాయుడు వెంకటేశంను సస్పెండ్ చేస్తూ డీఈవో రోషిణి ఉత్తర్వులు జారీచేశారు.



డాక్టర్ ప్రీతీరెడ్డి జన్మదిన వేడుకల్లో.. ఫ్లెక్సీల చించివేతపై ప్రెస్‌మీట్..

## ఫ్లెక్సీ చించివేత.. గులాబీ శ్రేణుల్లో అంతర్గత రగడకు సంకేతమా..?

పుట్టినరోజు ఫ్లెక్సీలతో మొదలైన ఈ వివాదం ఇప్పుడు బీఆర్ఎస్ స్థానిక రాజకీయాల్లో అంతర్గత విభేదాలు, నాయకత్వంపై ఆధిపత్య పోరు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై చర్చకు తెరలేపింది..ఫ్లెక్సీల్లో ఫొటోలు లేకపోవడం ఒక రాజకీయ అభ్యంతరంగా ఉండొచ్చు. కానీ దానికి ప్రతిస్పందనగా ఫ్లెక్సీలు చించివేయడం మాత్రం ఈ వ్యవహారాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది.. పార్టీ క్రమశిక్షణ పేరుతో వ్యక్తిగత కార్యక్రమాలపై ఆంక్షలేంటి..? విభేదాలకు పరిష్కారం చర్చించుకోవడమా..? చించివేతలా..? ప్రీతిరెడ్డి రాజకీయ భవిష్యత్తుపై ఎవరికైనా భయం ఉందా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. మొత్తానికి ప్రీతిరెడ్డి పుట్టినరోజు వేడుకల ఫ్లెక్సీల వివాదం కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరతీసింది. ఫ్లెక్సీలను ఎవరు చించారన్నది తేలడంతోపాటు, ఈ వ్యవహారం వెనుక అసలు కారణం ఏమిటన్నది కూడా వెలుగులోకి రావాల్సి ఉంది



ప్రీతీరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కుటుంబ సభ్యుల ఫోటోలతో ఫ్లెక్సీ..

# ఫ్లెక్సీ చించారు... రగడ పెంచారు..!

## కనీసం నాయకురాలు కూడా కాదు..

కుత్బుల్లాపూర్‌లో మరో ప్రశ్న కూడా ప్రజల్లో చర్చకు వస్తోంది.. డాక్టర్ ప్రీతిరెడ్డి ప్రస్తుతం ఎలాంటి అధికారిక పార్టీ పదవిలో లేరు.. ఆమె పుట్టినరోజు కార్యక్రమం పార్టీ కార్యక్రమం కాదని స్వయంగా చెబుతున్నారు.. అలాంటప్పుడు ఆమె అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై ఇంతటి రాజకీయ రగడ ఎందుకు..? ఫొటోలు ఎవరెవరివి ఉండాలన్న అంశంపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యక్తులతో మాట్లాడి పరిష్కరించుకోవచ్చని, కానీ ఫ్లెక్సీలు చించివేయడం ద్వారా వివాదాన్ని మరింత పెద్దదిగా చేయడమే అంటూ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..

## ప్రీతిరెడ్డి పుట్టినరోజు బ్యానర్లపై..! గులాబీ శ్రేణుల అభ్యంతరాలు..! ఎందుకో..?

- ఫొటోలు లేవంట ఫ్లెక్సీలు చించారంట..!రాజకీయ రంగు పులుముకున్న వివాదం..!
- ఫ్లెక్సీలు చించగలరు నా మనోబలాన్ని దెబ్బతీయలేరన్న ప్రీతి..
- మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఫ్లెక్సీల చించివేతపై రాజకీయ దుమారం..!



బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్న వ్యక్తులు ఫ్లెక్సీ చించుతున్న దృశ్యం..

- పుట్టినరోజు వేడుకలకు పార్టీతో సంబంధం లేకపోయినా ఈ ఫ్లెక్సీల రగడ ఎందుకు..?
- కుటుంబ వేడుకల్లో ఈ ఫొటోల వివాదం పేరుతో చించివేతలేంటి..?
- ప్రీతీరెడ్డి రాజకీయ ఎంట్రీకి బ్రేక్ వేసే ప్రయత్నమా..?
- ప్రీతిరెడ్డి బర్త్ డే వేడుకల్లో ప్రొటోకాల్ పేరిట గులాబీ గూటిలో రగడ..
- పార్టీ కార్యక్రమానికి వ్యక్తిగత ప్రోగ్రామ్‌కి తేడా లేదా అంటూ ప్రశ్నిస్తున్న ప్రజలు..

- పీతిరెడ్డి ఫ్లెక్సీల చించివేత వెనుక ఎవరి హస్తం..? గులాబీ శ్రేణుల్లో గుబులు..?
- పుట్టినరోజు ఫ్లెక్సీల్లో కుటుంబ సభ్యులే కదా ఈ చించివేతల అరాచకం ఏంటి..?
- బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదు, అయినా ఈ ఫొటోల పంచాయితీ..!
- కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు లేవంటూ గులాబీ నేతల ఆగ్రహం..! ఇదేమైనా ప్రోటోకాలా..?
- ప్రీతిరెడ్డి రాజకీయ ఎంట్రీపై ఊహాగానాలు.. ఈ అనాలోచిత చేష్టలు బ్రేక్ వేసేందుకేనా..?
- అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై ఇంత రాద్ధాంతం ఎందుకు..?
- ప్రీతిరెడ్డి పుట్టినరోజు వేడుకలపై రాజకీయ దుమారం..! అసలు టార్గెట్ ఎవరు..?

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గులాబీ శ్రేణుల నడుమ వర్గపోరు మరింత విస్తరిస్తోందా..? ప్రీతీరెడ్డి జన్మదిన వేడుకల్లో అర్థం లేని ఫ్లెక్సీల రగడకు కారణం ఎవరు..? ఈ నిందె ఎవరిపై మోపడానికి పథకం పన్నారు..? ప్రీతీరెడ్డి రాజకీయ అరంగేట్రంపై వస్తున్న ఊహాగానాలకు, ఆ పార్టీలో కొందరు కీలక నేతలు భయాందోళనతోనే ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని లేవనెత్తుతున్న ప్రశ్నలకు బలం చేకూర్చుతున్నారా..? మరోవైపు ఫ్లెక్సీలలో ఉన్న వారంతా ప్రీతీరెడ్డి కుటుంబ సభ్యులే..! అయినా ఈ అరాచకం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. రాజకీయ నేపథ్యంలో ఉన్న కుటుంబాలు, పుట్టిన రోజు వేడుకలు జరుపుకునే స్వతంత్ర కూడా లేదా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 17:

మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల చించివేత వ్యవహారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రాజకీయ చర్చకు దారితీసింది.. పుట్టినరోజు వేడుకలు పూర్తిగా వ్యక్తిగతంగా, అభిమానుల ఆధ్వర్యంలో జరిగినవేనని ప్రీతిరెడ్డి స్పష్టం చేస్తున్న నేపథ్యంలో.. పార్టీ కార్యక్రమం కాని వ్యవహారంలో పార్టీ ప్రోటోకాల్ పేరుతో రగడ ఎందుకు..? ఫ్లెక్సీలు చించాల్సిన అవసరం ఏమొచ్చింది..? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.. ఫ్లెక్సీల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ విప్, స్థానిక ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఫొటోలు లేకపోవడంపై కొందరు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.. అదే సమయంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫొటోలు మాత్రమే ఉండటం.. ఇతర నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేల ఫొటోలు ఏర్పాటు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది.. అయితే అసలు ప్రశ్న.. అభిమానులు ఏర్పాటు చేసిన వ్యక్తిగత పుట్టినరోజు ఫ్లెక్సీకి కూడా పార్టీ ప్రోటోకాల్ వర్తిస్తుందా..? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది..



ఫ్లెక్సీ చింపేసిన అనంతరం, ఫొటోషూట్..

## పార్టీ క్రమశిక్షణ పేరుతో హెచ్చరికలా..?

స్థానిక ప్రజాప్రతినిధులను విస్మరించి ఇతర నియోజకవర్గాల నేతల ఫొటోలు ఏర్పాటు చేయడాన్ని తాము ఎలా సహిస్తామని మళ్లీ ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు హెచ్చరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇదే సమయంలో మాజీ మంత్రి మల్లారెడ్డిపై వ్యక్తిగత, రాజకీయ విమర్శలు కూడా చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.. అయితే అవి సంబంధిత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేసిన రాజకీయ అభిప్రాయాలుగానే చూడాల్సి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు..

## ఫ్లెక్సీల చించివేత అనాగరిక చర్య..?

ఫొటోల వ్యవహారంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న సమయంలోనే ప్రీతిరెడ్డి అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించివేయబడినట్లు ఆమె వర్గం ఆరోపిస్తోంది. దీంతో వివాదం మరింత ముదిరింది.ఒకవైపు పార్టీ అధినేతల ఫొటోలు లేవని అభ్యంతరం.. మరోవైపు ఆ ఫ్లెక్సీలనే చించివేత.. అసలు బీఆర్ఎస్ శ్రేణుల లక్ష్యం ఏమిటన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.. ఏదిఏమైనప్పటికీ ఓవైపు విద్యాసంస్థలు, మరోవైపు రాజకీయ నేపథ్యంలో ఉన్న కుటుంబ సభ్యుల, వేడుకల్లో ఈ అరాచకం సృష్టించారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..



రెండు ఫ్లెక్సీలలో ఒకటి మాత్రం చించిన దృశ్యం..

## ఫ్లెక్సీలు చించొచ్చు..! నా మనోబలాన్ని కాదు..

తన ఫ్లెక్సీల చించివేతపై డాక్టర్ ప్రీతిరెడ్డి ఘాటుగా స్పందించారు. తనపై అభిమానంతో పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించవచ్చేమో కానీ, తన మనోబలాన్ని మాత్రం దెబ్బతీయలేరని వ్యాఖ్యానించారు.. ఇది పార్టీకి సంబంధించిన అంశం కాదు. నా పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు. ఆ విషయం కూడా తెలియకుండా ఎవరో చించివేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.. అన్న ఆమె వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి..

## రాజకీయ ఎంట్రీ ఊహాగానాలకు బ్రేక్ వేయడానికా..?

ఇదే వ్యవహారంలో మరో ఆసక్తికరమైన ప్రశ్న తెరపైకి వస్తోంది. ప్రీతిరెడ్డి భవిష్యత్తులో రాజకీయాల్లోకి వస్తారన్న ఊహాగానాలు కొంతకాలంగా వినిపిస్తున్న నేపథ్యంలో.. ఆమె రాజకీయంగా ఎదగకుండా ముందుగానే అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతోనే ఈ ఫ్లెక్సీ వివాదాన్ని సృష్టించారా..? అనే అనుమానాలు కూడా రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.. అంతేకాదు.. ఈ చర్య వెనుక బయటి వారికంటే సొంత పార్టీకి చెందిన వారే ఉన్నారా..? లేక కుటుంబ రాజకీయాల్లోని విభేదాలే కారణమా..? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.. అయితే ఈ అనుమానాలకు ఇప్పటివరకు నిర్ధారిత ఆధారాలు, అధికారిక ధృవీకరణ బయటకు రాలేదు..

ఫ్లెక్సీ చించిన తర్వాత నినాదాలు..



# నిజాంపేట్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం..

## నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన దినం సెప్టెంబర్ 17..



**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 17:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట సర్కిల్‌లోని నిజాంపేట్ బస్టాండ్ వద్ద బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుని నివాళులర్పించారు.. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. నిజాం పాలనలో రజాకార్ల దౌర్జన్యాలు, అణచివేతకు తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.. ప్రజల పోరాటం, అప్పటి కేంద్ర ప్రభుత్వ చర్యల నేపథ్యంలో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు.. విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు..




నిజాంపేట్ హనుమాన్ ఆలయంలో ప్రధాని మోడి పేరిట ప్రత్యేక పూజలు..

- బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ..
- మోదీ జన్మదినం సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు..
- విమోచన పోరాట అమర వీరులకు ఘన నివాళులు..
- తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరంపై పిలుపు..
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..

## మోదీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు..

జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిజాంపేటలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా, విస్తరించేలా సేవలందించాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు..
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఉపాధ్యక్షులు లీడర్ నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శి సచిన్, శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు రచ్చ చక్రధర్, బీజేవైఎం అధ్యక్షులు ఎన్.ఆర్.కె. ముదిరాజ్, ఉపాధ్యక్షులు సాయికిరణ్, ఓబీసీ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, లీగల్ సెల్ కన్వీనర్ అప్పారావు, మల్లేష్ గౌడ్, నాయకులు సతీష్, కృష్ణ, పాండు, కిషన్, ఈశ్వరరావు, శ్రీకాంత్ గౌడ్ తదితరులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు పాల్గొన్నారు..



నిజాంపేట్ బస్ స్టాండ్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం జెండా ఆవిష్కరణ..

# కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత



**ఎల్బీనగర్, పెన్ పవర్ సెప్టెంబర్ 17:** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాలను డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) చైర్ పర్సన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కలిసి గురువారం హయత్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపేట డివిజన్ అధ్యక్షురాలిగా రజిని రావు, జీఎస్ఐ డివిజన్ అధ్యక్షులుగా కృపాకర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులుగా చెన్నగోని రవీందర్ గౌడ్, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షులుగా బాబా యాదవ్, సాహెబ్ నగర్ డివిజన్ అధ్యక్షులుగా రమేష్ నాయక్, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులుగా పర్వతి గణేష్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనాథ్, చింతలకుంట డివిజన్ అధ్యక్షులుగా కంచర్ల కవిత, బైరమల్గూడ డివిజన్ అధ్యక్షులుగా గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ అధ్యక్షురాలిగా జె.సంగీత శశిధర్ రెడ్డి, చంపాపేట డివిజన్ అధ్యక్షులుగా నోముల రవీందర్ గౌడ్, లింగోజిగూడ డివిజన్ అధ్యక్షులుగా కందికంటి శ్రీధర్ గౌడ్, కర్మన్‌ఘాట్ డివిజన్ అధ్యక్షులుగా రమాకాంత్ గుప్తా, గడ్డి అన్నారం డివిజన్ అధ్యక్షులుగా ఎం.సునీల్ బాబు, చైతన్యపురి డివిజన్ అధ్యక్షులుగా గంధం రవి కేశవలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో డివిజన్ అధ్యక్షుల పాత్ర కీలకమని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, డివిజన్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేసేలా కృషి చేయాలని సూచించారు.

# మీనాక్షి స్థానంలో ముకుల్ వాస్నిక్

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మార్పు ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్రంగా చర్చనీయాంశమవుతోంది. ప్రస్తుతం ఇన్‌ఛార్జ్‌గా కొనసాగుతున్న ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్ స్టడీ టూర్ నిమిత్తం లండన్ వెళ్లనుండటం, రాబోయే దాదాపు పది నెలల పాటు అందుబాటులో ఉండే అవకాశం లేకపోవడంతో ఆ స్థానాన్ని భర్తీ చేయడం ఏఐసీసీ కి అత్యవసరంగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం నడుపుతున్నప్పటికీ.. నిత్యం ఉద్భవిస్తున్న అంతర్గత విభేదాలు, వర్గపోరు, మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నూతన ఇన్‌ఛార్జ్ ఎంపికపై హైకమాండ్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. మీనాక్షి నటరాజన్ స్థానంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ దళిత నేత ముకుల్ వాస్నిక్ పేరు చాలా ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చింది. మహారాష్ట్రకు చెందిన ముకుల్ వాస్నిక్ రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మాజీ మంత్రిగా, కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఎన్ఎస్‌యూఐ , యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో పాటు.. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి అనేక సంక్లిష్ట రాష్ట్రాల్లో పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఎలాంటి వివాదాలు లేకుండా పని చేసిన ట్రాక్ రికార్డు ఆయనకుంది. తెలంగాణ వంటి రాజకీయంగా అత్యంత సున్నితమైన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం ఒక ట్రబుల్ షూటర్ అవసరం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని వర్గానికి, అలాగే పార్టీలోని పాత కాంగ్రెస్ సీనియర్ నాయకులకు మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరును సమర్థవంతంగా సద్దుమణిగేలా చేయడం కొత్త ఇన్‌ఛార్జ్‌కు మొదటి సవాలు. ముకుల్ వాస్నిక్‌కు తెలంగాణలోని దాదాపు అందరు సీనియర్ నాయకులతో మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నందున, ఆయన సమన్వయకర్తగా ఉంటే ఇరు వర్గాలను సమానంగా కలుపుకొని పోగలరనే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. మరొక ప్రధానమైన అంశం.. పార్టీ మరియు ప్రభుత్వం మధ్య సరైన కమ్యూనికేషన్ లేకపోవడం. నామినేటెడ్ పదవుల భర్తీ, కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకాలు, మరియు జిల్లా స్థాయిలో కేడర్‌కు తగిన ప్రాధాన్యత లభించడం లేదనే అసంతృప్తి పాత నాయకుల్లో బలంగా ఉంది. వివాదరహిత ఇమేజ్ కలిగిన వాస్నిక్ వంటి సీనియర్ నేత బాధ్యతలు చేపడితే, ప్రభుత్వ నిర్ణయాల్లో పార్టీ ప్రాధాన్యతలను సమతుల్యం చేస్తూ సంక్షోభాలను సునాయాసంగా నివారించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, బిసి-దళిత అజెండాతో ముందుకు సాగుతున్న తరుణంలో.. జాతీయ స్థాయిలో సీనియర్ దళిత ముఖమైన ముకుల్ వాస్నిక్‌కు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం ద్వారా సామాజికంగా కూడా పార్టీకి కలిసొచ్చే అంశంగా మారనుంది. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో పార్టీకి తిరుగులేని విజయం అందించాలంటే పక్కా రోడ్‌మ్యాప్, సీట్ల సర్దుబాటులో పారదర్శకత అవసరం. దీనికి వాస్నిక్ అనుభవం ఎంతగానో తోడ్పడుతుందని భావిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త శ్వాస ఊదేందుకు ఏఐసీసీ సిద్ధమవుతోంది. ముకుల్ వాస్నిక్ ఎంట్రీ ఖాయమైతే, రేవంత్ రెడ్డి నాయకత్వానికి, సీనియర్ల అసంతృప్తులకు మధ్య బలమైన వంతెనగా మారి పార్టీని స్థానిక పోరు వైపు విజయవంతంగా నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు.

# తిరగబడ్డ గులాబీ వ్యూహం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ శాసనసభ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు జరిపిన నిరసన, ఆ తదనంతరం జరిగిన ఘర్షణల వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపులు తిరుగుతోంది. చట్టసభల ప్రాంగణంలో ఆందోళనను తీవ్రంగా పరిగణించి, ప్రతిపక్షంపై రాజకీయ మైలేజ్ సాధించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగింది. బీఆర్ఎస్ అగ్రనేతలపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయడం, చివరికి మాజీ మంత్రి కేటీఆర్ పిఏ మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేష్‌లను సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణ పేరుతో గంటల తరబడి హాజరుపరచడం వరకు వ్యవహారాన్ని తీసుకెళ్లారు. అయితే, ఈ పరిణామాలను విశ్లేషిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతటి రాజకీయ ప్రయోజనాన్ని ఆశించిందో, అంతకంటే ఎక్కువ రాజకీయ ప్రతికూలతలను ఎదుర్కొనే ప్రమాదంలో పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజాప్రతినిధులపై నమోదు చేసిన తీవ్రమైన కేసులు, అలాగే విచారణ ప్రక్రియ శృతిమించడం కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. బీఆర్ఎస్ నేతలను చట్టబద్ధంగా కట్టడి చేయాలనే ఉద్దేశం వ్యూహాత్మకమే అయినప్పటికీ, కక్షసాధింపు చర్యల స్థాయికి వ్యవహారాన్ని తీసుకెళ్లారనే భావన ప్రజల్లోకి వెళ్తోంది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ సిబ్బందిని విచారిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ప్రవేశించి గొడవ పడటానికి యత్నించారనే వార్తలు కలకలం రేపాయి. పోలీస్ స్టేషన్ లోపలే కస్టడీలో ఉన్నవారిపై దాడికి ప్రయత్నించడం విచారకరం, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి అని కేటీఆర్ విమర్శించడంతో బీఆర్ఎస్ దీన్ని బలమైన పొలిటికల్ డిఫెన్స్ అస్త్రంగా మార్చుకోగలిగింది. విచారణాధికారులు , శాంతిభద్రతల యంత్రాంగం వైఫల్యం అని బీఆర్ఎస్ ప్రతిదాడి చేస్తోంటే, పోలీసు శాఖ మాత్రం దాడి ఆరోపణలను ఖండించి సీసీటీవీ ఆధారాలను తెరపైకి తెచ్చింది. అయినప్పటికీ, ప్రభుత్వం తమను వేధిస్తోందని చూపించే అవకాశం బీఆర్ఎస్‌కు దొరికింది. కేవలం ఒక నిరసన ఘర్షణను రాజకీయంగా వినాశకరమైన నేరం గా చిత్రీకరించబోయి, బీఆర్ఎస్ స్థానిక శ్రేణులకు సరికొత్త కసిని, సానుభూతిని కాంగ్రెస్ నాయకత్వమే అందించినట్లయింది. ప్రతిపక్షాన్ని ఇరకాటంలో పెట్టాలనుకున్న ప్రభుత్వం, తానే సెల్ఫ్ గోల్ వేసుకుని ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది. రాజకీయాల్లో అతిగా స్పందించడం ఉద్రిక్తతలను మరింత పెంచుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులో సిట్ విచారణలు, సీన్ రీ-కన్‌స్ట్రక్షన్ వంటి విజువల్స్ ద్వారా మీడియాలో మైలేజ్ సాధించవచ్చని భావించినా, అది కాస్తా వికటించి ప్రజాప్రతినిధుల సిబ్బందిని లక్ష్యంగా చేసుకున్నారనే అభిప్రాయానికి దారితీసింది. శాంతిభద్రతల నిర్వహణలో తమ బలాన్ని నిరూపించుకోవాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్షాలకు మైలేజ్ ఇచ్చేలా ప్రవర్తించడం వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఘటనను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షం నోళ్లు మూయించాలనే కాంగ్రెస్ ప్రయత్నం, బీఆర్ఎస్‌కు తమ క్యాడర్‌ను తిరిగి సమీకరించుకోవడానికి ఒక మంచి అవకాశాన్ని ఇచ్చింది. ఈ ఓవర్ యాక్షన్ మూలంగా రాజకీయ లాభం కంటే కాంగ్రెస్ పార్టీ నష్టపోయే ప్రమాదమే ఎక్కువగా కనిపిస్తోంది. తక్షణమే ఈ వ్యవహారాన్ని సమర్థవంతంగా సద్దుమణిగేలా చేయకపోతే, రాబోయే రోజుల్లో ప్రతిపక్షాల సానుభూతి వేవ్‌కు కాంగ్రెస్ సమాధానం చెప్పుకోవాల్సి ఉంది.

# అమెరికా ఎఫ్‌బీఐను వాడేస్తున్నారా? ఏపీ పోలీసులపై జగన్ ఫైర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో సోషల్ మీడియా పోస్టుల సెన్సార్‌షిప్‌పై వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తమ సోషల్ మీడియా అకౌంట్లను బ్లాక్ చేయడానికి ఏపీ పోలీసులు అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) పేరు చెబుతున్నారని ఎక్స్ వేదికగా ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి ఎక్స్ లేఖను జగన్ ట్వీట్ చేశారు. ప్రతిపక్షాల గొంతును నొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఏపీ పోలీసులు నకిలీ గుర్తింపుతో ఎఫ్‌బీఐ పేరు వాడుకోవడాన్ని ఆక్షేపించారు జగన్ రెడ్డి. రాజకీయ కక్ష సాధింపుల కోసం ప్రభుత్వమే ఇటువంటి తప్పులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు.
సోషల్ మీడియా పోస్టులను అడ్డుకునేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు వైసీపీని తీవ్ర ఇబ్బంది కలిగిస్తుండగా, ఎక్స్ నుంచి వచ్చిన లేక ఆ పార్టీకి అస్త్రంగా మారిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏపీ పోలీసుల నుంచి వచ్చిన లేఖలో ఎఫ్‌బీఐ అని ప్రస్తావించడాన్ని ఎక్స్ ప్రత్యేకంగా ప్రస్తావించింది. దీంతో ఏపీ పోలీసులకు ఎఫ్‌బీఐకి సంబంధం ఏంటంటూ విపక్షం ప్రభుత్వంపై విమర్శల దాడి మొదలుపెట్టిందని పరిశీలకులు చెబుతున్నారు. తమ ఖాతాలను అడ్డుకోడానికి పోలీసులు ఎఫ్‌బీఐ పేరు వాడుకుంటూ తప్పు చేస్తున్నారని విపక్షం ఎదురుదాడి చేయడాన్ని రాజకీయంగా పైచేయి సాధించే ప్రయత్నంగా చెబుతున్నారు. తమ అకౌంట్లను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం తప్పు చేస్తోందని చెప్పడానికి వైసీపీ ఎక్స్ లేఖను వాడుకుంటోందని అంటున్నారు.


**ఏం జరిగిందంటే?**

ఎక్స్ లో వైసీపీ సోషల్ మీడియా ఖాతాలను నిలువరించాలని గుంటూరు పోలీసులు లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఎక్స్ పోలీసుల లేఖ ప్రకారం వైసీపీ ఖాతాలను బ్లాక్ చేస్తున్నట్లు ఒక లేఖలో తెలియజేసింది. ఎఫ్బీఐ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు ఆయా ఖాతాలను తొలగిస్తున్నట్లు ఎక్స్ తొలుత ఒక లేఖరాసిందని చెబుతున్నారు. మా వినియోగదారుల గొంతును రక్షించడమే కాకుండా వారిని గౌరవించడం ఎక్స్ బాధ్యతగా నమ్ముతుందని, ఈ విషయంలో ఏదైనా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ లేదా ప్రభుత్వ సంస్థ నుంచి అభ్యర్థన వస్తే వినియోగదారులకు తెలియజేయడం తమ విధానం అంటూ ఎక్స్ లేఖ రాసిందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే తమ ఖాతాలను నిలిపివేయాలని ఎఫ్బీఐ నుంచి లేఖ రావడం ఏంటి అనే అనుమానంతో వైసీపీ మరో లేఖ రాయగా, ఎక్స్ ఆ లేఖకు సమాధానంగా మరో లేఖ రాసింది. దీనిలో ఎఫ్బీఐ పేరుతో ఏపీ పోలీసులే లేఖ రాశారని, పోలీసులు రాసిన లేఖకు అమెరికా ఎఫ్బీఐతో సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఎఫ్బీఐ పేరు ఎందుకు వాడుకున్నారో తెలియదని వెల్లడించింది.

**పట్టుబిగించిన విపక్షం**

ఇక ఈ వ్యవహారంలో ఏపీ పోలీసులు ఎఫ్బీఐ పేరు వాడుకోవడాన్ని ఆయుధంగా మలుచుకున్న విపక్షం పట్టుబిగించే ప్రయత్నాలు మొదలుపెట్టిందని అంటున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పోలీసుల పనితీరును ప్రశ్నిస్తూ మాజీ సీఎం జగన్ రెడ్డి ఎక్స్ లో సుదీర్ఘ ట్వీట్ చేశారు. 'ఎక్స్'లో పోస్టులను తొలగించాలని కోరుతూ రాష్ట్ర పోలీసులు తమకు తాము అమెరికాకు చెందిన 'ఎఫ్‌బీఐ'గా పేర్కొనడం అత్యంత దారుణమని వ్యాఖ్యానించారు. ఇది మన రాష్ట్రంతో పాటు దేశ ప్రతిష్ఠను కూడా దిగజార్చే హేయమైన చర్యగా ఆయన అభిర్ణించారు. ఇక గుంటూరు పోలీసులు పంపిన లేఖలో ఎఫ్‌బీఐ అని ఎందుకు రాశారో తెలియాల్సివుందని అంటున్నారు.

# బాబు చెప్పిన వీకేఎస్ మంత్రంలో ఏముంది ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి చంద్రబాబు వారణాసి పర్యటనలో భాగంగా నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వీకేఎస్ మంత్రాన్ని సభికులకు చెప్పడంతో అంతా హర్షధ్వానాలు చేశారు. ఇంతకీ వీకేఎస్ మంత్రంలో ఏముంది అన్నదే చర్చ. ప్రధాని నరేంద్ర మోడీ గురించి బాబు ఈ సందర్భంగా ఎన్నో మంచి మాటలనే చెప్పారు. అతి సాధారణ కుటుంబంలో జన్మించిన మోడీ ఈ రోజున దేశానికి బలమైన నాయకత్వం అందిస్తున్నారు అని ఆయన కొనియాడారు. ప్రతీ ఒక్కరికీ మోడీ ఒక స్ఫూర్తి అని ఆయన అంటూ మోడీ అంటే వీకేఎస్ మంత్రం అని ఒక కొత్త మంత్రాన్ని దేశానికే అక్కడ నుంచి వినిపించారు.

**ఇంతకీ ఈ మంత్రమేంటి :**

చంద్రబాబు ఈ మంత్రం గురించి చాలానే వివరించారు. మోడీ ప్రస్తావనను గురించి ఇందులో మొత్తం ఉంచారు. ఇందులో వీ అంటే మోడీ పుట్టిన స్థలం వాద్‌నగర్, కే అంటే ఆయన మూడు సార్లు గెలిచిన లోక్ సభ నియోజకవర్గం ఆయన కర్మభూమి కాశీ, ఎస్ అంటే మోడీ జన్మించిన సెప్టెంబర్ 17 గా బాబు వివరించారు. వీకేఎస్ అన్నది భారత దేశానికి సరి కొత్త శకంగా మారింది అని ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతంగా నిలిచింది అని చంద్రబాబు చెప్పారు. మఓడీ జీవితం చూస్తే ఆయన సామాన్య కుటుంబంలో పుట్టి రైల్వే స్టేషన్ల్ ఓ టీ అమ్ముతూ కష్టపడి చదువుకుని దేశానికి ప్రధానిగా ఈ స్థాయికి వచ్చారు అంటే ఆయన యువతకు అచ్చమైన స్ఫూర్తి అని చంద్రబాబు అభివర్ణించడం విశేషం.

**బాబు స్పీచ్ ఇంట్రెస్టింగ్ :**

ఇదిలా ఉంటే మోడీ పుట్టిన రోజున ఉత్తర ప్రదేశ్ వారణాసిలో జరిగిన కాశీ-వాద్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో ఏపీ నుంచి ప్రత్యేక అతిధిగా చంద్రబాబు హాజరు అయ్యారు. ఆయన ఎన్ డీయే పక్షాన అటెండ్ అయ్యారు. అంతే కాదు ఈ సమావేశంలో చంద్రబాబు ప్రసంగం అందరికీ ఉత్తేజపరిచింది. రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సభలో చంద్రబాబు తనదైన బాణీలో చేసిన ఈ ప్రసంగంతో అక్కడి ప్రజలలో హుషార్ తెప్పించారు. దాంతో చంద్రబాబు ప్రసంగానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా అభినందనలు తెలపడం విశేషం. బాబు మోడీ విజన్ తో పాటు ఆయన దేశానికి మూడు సార్లు ప్రధానిగా అందిస్తున్న సేవల గురించి ప్రస్తుతించారు.

**కరోనా సమయంలో :**

మోడీ పరిపాలనలో పాతిక కోట్ల మంది పేదలను బయటకు తీసుకుని రావడం
జరిగింది అని బాబు గుర్తు చేశారు. అంతే కాదు కరోనా సమయంలో మోడీ చేపట్టిన కట్టుదిట్టమైన చర్యల ఫలితంగా 140 కోట్ల మంది దాకా దేశ ప్రజలు సురక్షితంగా ఉన్నారని అన్నారు. అదే సమయంలో వంద దేశాలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ని మోడీ సరఫరా చేశారు అని చంద్రబాబు గుర్తు చేశారు. మోడీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టమని కూడా బాబు ప్రశంసించారు. మొత్తానికి మోడీ పుట్టిన రోజున చంద్రబాబు ప్రసంగమే ఆయనకు గొప్ప బహుమతిగా ఉందని అంటున్నారు.

# సింహపురి వైసీపీ నేతల కొత్త రాజకీయం

**నెల్లూరు, సెప్టెంబర్ 17, పెన్ పవర్:**
నెల్లూరు జిల్లా రాజకీయాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేతలు రోజుకొకరు చొప్పున ప్రెస్‌మీట్లు పెట్టి అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో, నిధుల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగాయని, తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయంటూ ప్రకటనలు చేస్తున్నారు. అయితే, చేతిలో నిజంగా ఒక్క కాగితమైనా ఉంటే సాక్షి టీవీ మొదలుకుని సోషల్ మీడియా వరకు భూతద్దంలో పెట్టి రోజుకు వందల వార్తలు, రీల్స్‌తో హోరెత్తించే వైసీపీ ప్రచార యంత్రాంగం.. ఆధారాలు ఉన్నాయని సొల్లు చెబుతూంటే.. ఎవరూ నమ్మడం లేదు.సాధారణంగా ఏ రాజకీయ నేతపైనైనా అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజల్లో కొంతైనా చర్చ జరుగుతుంది. కానీ, మంత్రి నారాయణ విషయానికి వస్తే నెల్లూరు ప్రజల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఈ ఆరోపణలను విశ్వసించే పరిస్థితి లేదు. నారాయణ విద్యాసంస్థల ద్వారా వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని స్వయంగా నిర్మించిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చి చిల్లర అవినీతికి పాల్పడతారంటే నెల్లూరు నగర ఓటర్లు ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు. ఆపదలో ఉన్నవారికి విద్య, వైద్యం, వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించే దాతృత్వ స్వభావం ఆయనదని, ప్రజలకు ఎప్పుడూ ఇచ్చే చేతే తప్ప ఆశించే మనస్తత్వం కాదని నగరంలో బలంగా ఒక ముద్ర ఉంది. అటువంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతపై బురదజల్లితే అది తిరిగి ఎదురుదెబ్బే కొడుతుందన్న ప్రాథమిక స్పృహ వైసీపీ నాయకత్వానికి కొరవడింది.ఈ ఆరోపణల వెనుక అసలు ఎజెండా రాబోయే నెల్లూరు నగర పాలక సంస్థ సహా జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలేనని స్పష్టమవుతోంది. 2024 అసెంబ్లీ



ఎన్నికల్లో నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని స్థానాలను కోల్పోయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న వైసీపీ.. కేడర్‌లో స్థైర్యం నింపేందుకు, ఉనికిని చాటుకునేందుకు నారాయణపై టార్గెట్ ఫిక్స్ చేసుకుంది. నగర ఓటర్లలో నారాయణకు ఉన్న పట్టును, అభివృద్ధి రూపకర్తగా ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీయకపోతే కార్పొరేషన్ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవనే భయం వైసీపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఎటువంటి పూర్వాపరాలు, పత్రాలు లేకుండా కేవలం మీడియా ముఖంగా మైకులు పట్టుకుని బురదజల్లే సరికొత్త రాజకీయ డ్రామాకు తెరతీశారు.విచిత్రమేమిటంటే.. నారాయణపై అవినీతి మరకలు అద్దాలని చూస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి నాయకుల బ్యాక్‌గ్రౌండ్ ఏమిటన్నది నెల్లూరు జిల్లా ప్రజలకు తెలియనిది కాదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోర్టు ఫైళ్ల మాయం కేసు నుంచి అక్రమ మైనింగ్, ఇసుక దందాలు, సెటిల్‌మెంట్ల వరకు కాకాణిపై వచ్చిన ఆరోపణలు నెల్లూరు చరిత్రలోనే తీవ్రమైనవిగా నిలిచాయి. మరోవైపు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహార శైలి, పెత్తనం గురించి స్థానికంగా కథలు కథలుగా చెప్పుకుంటారు. తమ పాలనలో వేల కోట్ల దోపిడీకి తెరతీసి, ప్రజాధనాన్ని స్వాహా చేశారని విమర్శలు ఎదుర్కొంటున్న ఈ నేతలు.. నేడు నారాయణ నీతి గురించి లెక్చర్లు ఇస్తుండటాన్ని చూసి నెల్లూరు పౌర సమాజం విస్మయం చెందుతోంది.నిరాధార ఆరోపణలతో ప్రత్యర్థులను అప్రతిష్టపాలు చేయాలనే వ్యూహం కొన్నిసార్లు పనిచేయవచ్చు కానీ, ప్రజల్లో నమ్మకం ఉన్న వ్యక్తిపై గుడ్డిగా దాడికి దిగితే అది సెల్ఫ్ గోలే. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ నారాయణపై విషం చిమ్మే ప్రయత్నం చేయడం ద్వారా వైసీపీ తన మిగిలిన పరువును కూడా పోగొట్టుకుంటోంది.

## రచ్చకెక్కిన వైసీపీ పాలిటిక్స్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుడు చిరంజీవి నాగ్ చేసిన వ్యాఖ్యలు వైసీపీలో తీవ్ర కలకలం రేపాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్, వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్ సొంత పార్టీ నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేయడం శ్రీకాకుళం జిల్లా వైసీపీ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. తమ్మినేని సీతారాం రాజకీయ జీవితానికి ముగింపు ఉండదని, కేవలం విరామాలు మాత్రమే ఉంటాయని వ్యాఖ్యానించిన ఆయన, జిల్లా పార్టీ అధ్యక్షుడి పనితీరుపై నిప్పులు చెరిగారు.మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ తమ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఖండించకపోవడం దారుణమని మండిపడ్డారు. తమ్మినేని సీతారాంకు, టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు మధ్య రహస్య రాజకీయ ఒప్పందం ఉందంటూ వైసీపీ నేతలే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై ధర్మాన సోదరులు, కుంభ రవిబాబు, భూడి ముత్యాల నాయుడు వంటి ముఖ్య నేతలు స్పందించకపోవడం దారుణమన్నారు. సీతారాం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఏనాడూ వివక్ష చూపలేదని, కానీ ఇప్పుడు జిల్లాలో ఒకే కులం ప్రాబల్యాన్ని పెంచేలా పార్టీ సాగుతోందనే చర్చ జరుగుతోందన్నారు. ఆమదాలవలస ఇన్చార్జ్ చింతాడ రవి అభ్యర్థిత్వంపై నాయకుల్లో అభద్రత ఉందని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాదని, కావాలంటే పార్టీ సర్వే నివేదికలను పరిశీలించుకోవచ్చని సైతం సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో పార్టీ సీనియర్ నాయకుల తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ వైఖరితో పార్టీకి ఏ ప్రయోజనం లేదన్నారు.ఆమదాలవలసలోని తమ నివాసంలో మీడియాతో మాట్లాడిన చిరంజీవి నాగ్.. శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ధర్మాన కృష్ణదాస్ వైఖరి సరిగ్గా లేదని విమర్శించారు. పార్టీకి పెద్దదిక్కుగా చెప్పుకొనే ధర్మాన ప్రసాదరావు తీవ్ర అభద్రతాభావంతో రాజకీయాలు చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జిల్లా పరిశీలకుడు బూడి ముత్యాలనాయుడి బాధ్యతలపై ప్రశ్నిస్తూ, స్థానిక ఎన్నికల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను వేదికపై ఉన్న సీనియర్ నాయకులు ఎవరూ ఖండించకపోవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. సెప్టెంబర్ 12న త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ సర్వసభ్య సమావేశం నిర్వహించింది. చింతాడ రవి అరెస్టును రాజకీయ పరిణామంగా అభివర్ణించి, తమ్మినేని సీతారాం అరెస్టు కాకపోవడానికి బంధుత్వాలే కారణమని గొర్లె కిరణ్ మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. జిల్లా పరిశీలకుడు బూడి ముత్యాలనాయుడు, పార్లమెంట్ పార్టీ పరిశీలకులు అయిన కుంబ రవి, సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావులు గొర్లె కిరణ్ కుమార్ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు.పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించడంలో ధర్మాన కృష్ణదాస్ విఫలమయ్యారని, ఇలాంటి అనుచిత వ్యాఖ్యలను అడ్డుకోలేకపోయారని విమర్శించారు. కేవలం ఒక కులాన్ని ఆధారంగా చేసుకుని రాజకీయాలు చేయాలనుకుంటే ఆ విషయాన్ని నేరుగా పార్టీ అధిష్ఠానానికి స్పష్టం చేయాలని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాల్లో వైసీపీ ఒక్క సీటూ గెలవదని తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ చేసిన వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.

## కూటమి లోపాలే... వైసీపీకి వరాలా


**విజయవాడ, సెప్టెంబర్ 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలు అధికార కూటమి పక్షాలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు పెద్ద సవాలుగా మారతాయని ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ అంచనా వేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల పరిధిలో సీట్ల సర్దుబాటు ఒక ఎత్తయితే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే వేలాది వార్డులు, పంచాయతీలు, జడ్పీటీసీ స్థానాల్లో స్థానిక నాయకుల ఆశలను సమన్వయం చేయడం అసాధ్యమని జగన్మోహన్ రెడ్డి భావించారు. ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ మూడు పార్టీల నుంచి ఆశావహులు పోటీపడటం వల్ల కూటమిలో అంతర్గత కుమ్ములాటలు వచ్చి, తమకు రాజకీయంగా పెద్దపీట దక్కుతుందని వైఎస్ఆర్‌సీపీ ఆశించింది. అయితే, ఈ ప్రతిపక్ష వ్యూహాన్ని కూటమి అగ్రనాయకత్వం ముందే పసిగట్టి చురుగ్గా అడుగులు వేస్తోంది.గ్రామ స్థాయి నుంచి అసంతృప్తులు రేగకుండా కూటమి పెద్దలు పవర్ షేరింగ్, కో-ఆర్డినేషన్ సూత్రాన్ని అమల్లోకి తెచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన 80:15:5 ఫార్ములాను లేదా స్థానిక బలాబలాల ఆధారంగా సీట్ల పెంపకాన్ని స్పష్టమైన రూట్ మ్యాప్‌తో పరిష్కరించాలని నిర్ణయించారు. పంచాయతీ లేదా వార్డు స్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే అక్కడ ఆ పార్టీ అభ్యర్థికి మిగిలిన రెండు పార్టీలు మద్దతు తెలిపేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ అధిష్ఠానం నిరంతరం సమాచార మార్పిడి చేసుకుంటూ, క్షేత్రస్థాయి సమన్వయం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.వైఎస్ఆర్‌సీపీ వ్యూహం వెనుక మరో బలమైన కారణం ఉంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీలో టికెట్లు దక్కని ఆశావహులు తిరుగుబాటు చేయడం సహజం. ఈసారి కూటమిలో మూడు పార్టీలు ఉన్నందున ఆ తిరుగుబాటు ముమ్మరమై, ఓట్లు చీలిపోయి తమకు కలిసివస్తుందని జగన్ వర్గం భావించింది. కానీ, కూటమి నాయకత్వం తిరుగుబాటు అభ్యర్థులకు నామినేటెడ్ పదవులు, సొసైటీ బోర్డులు, స్థానిక కమిటీలలో అవకాశాలు కల్పిస్తామని ముందస్తు భరోసా ఇస్తోంది. దీంతో టికెట్ దక్కని నాయకులు కూడా పార్టీ గీత దాటకుండా సర్దుకుపోయేలా కార్యాచరణ సిద్ధమైంది. వైఎస్ఆర్‌సీపీ ఇప్పటివరకు వైఫల్యాలను ఎండగడుతూ కూటమిపై వ్యతిరేకత పెరిగిందని ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీకి గట్టి అభ్యర్థులను నిలబెట్టడమే పెద్ద సవాలుగా మారింది. 2024 ఎన్నికల ఓటమి తర్వాత గ్రామ స్థాయిలో క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. ఈ బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి కూటమిలో చీలికలు వస్తాయని జగన్ ఆశించినా, కూటమి నాయకత్వం మాత్రం ఒకే వేదికపైకి వచ్చి ఐక్యతా రాగం వినిపిస్తోంది. స్థానిక పోరులో కూడా ఏకీకృత ప్రచారం నిర్వహించేందుకు రోడ్‌మ్యాప్ తయారు చేసేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి కూలిపోతుందన్న ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఆశలపై కూటమి పెద్దలు పక్కా వ్యూహంతో నీళ్లు చల్లారు. క్షేత్రస్థాయి సమీకరణాలను ముందే బేరీజు వేసుకుంటూ, ఆశావహులను బుజ్జగిస్తూ, పవర్ షేరింగ్ నెరవేరుస్తూ ముందుకు సాగుతుండటంతో వైఎస్ఆర్‌సీపీ ఆశించిన కూటమి కుమ్ములాటల అడ్వాంటేజ్ దక్కేలా కనిపించడం లేదు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి తమ పొత్తు బంధం కేవలం ఎన్నికలకే పరిమితం కాదని నిరూపించడానికి కూటమి పక్షాలు సిద్ధమవుతున్నాయి.

## హిందుస్థాన్ కోకాకోలా రూ.1127 కోట్లు పెట్టుబడి

**విజయనగరం, సెప్టెంబర్ 17, పెన్ పవర్:** ఏపీలో హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ భారీ పెట్టుబడి పెట్టబోతోంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక కమిటీ ఆమోదం తెలిపినట్లు సమాచారం. మొత్తం రూ.1127 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. . రూ.842 కోట్లతో విజయనగరం జిల్లాలో కొత్త యూనిట్ ఏర్పాటు చేయనున్నారు.. అలాగే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో విస్తరణ కోసం రూ.285 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి రాబోతోంది. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సీసీబీఎల్) విజయనగరం జిల్లాల్లో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది.. అలాగే చిత్తూరు జిల్లాలో ప్రస్తుత యూనిట్‌ను విస్తరించనుంది. రాష్ట్రంలో మొత్తం రూ.1,127 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దేశంలో అతిపెద్ద బాట్లింగ్ భాగస్వామిగా ఉన్న హెచ్‌సీసీబీఎల్ దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తెలంగాణ, తమిళాడు, కర్ణాటకలో కూల్‌డ్రింక్‌ల డిమాండ్‌కు తగిన విధంగా ఈ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అందుకే ఏపీలో రెండు యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదించగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక కమిటీ ఆమోదం తెలిపినట్లు సమాచారం.హెచ్‌సీసీబీఎల్ కోకాకోలా రూ.1,199 కోట్ల పెట్టుబడిని ఆంధ్రప్రదేశ్ నుంచి ఉపసంహరించుకుందని గతంలో వైఎస్సార్‌సీపీ ఆరోపణలు చేసింది.. అధికార కూటమి పార్టీలు ఈ విమర్శలకు కౌంటర్ ఇచ్చాయి. వాస్తవానికి కోకాకోలా కంపెనీలో జరిగిన కొన్ని మార్పుల కారణంగా విస్తరణ ప్రణాళిక వాయిదా పడిందని తెలుస్తోంది. తాజాగా రూ.1,199 కోట్ల పెట్టుబడితో కొత్త యూనిట్ ప్రారంభించడంతో పాటుగా.. మరో యూనిట్‌ను విస్తరించేందుకు సిద్ధమైంది. విజయనగరం జిల్లాలో కొత్త యూనిట్ కోసం రూ.842 కోట్లు.. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిలో విస్తరణ కోసం రూ.285 కోట్లు పెట్టుబడి పెట్టనుంది.విజయనగరంలోని తయారీ యూనిట్‌లో ఏడాదికి 18 మిలియన్ కేసుల సామర్థ్యంతో మూడు బాట్లింగ్ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. పెద్ద, చిన్న ప్యాక్ సైజులలో కార్బోనేటెడ్ కూల్ డ్రింక్‌ల కోసం రెండు బాట్లింగ్ లైన్లు.. జ్యూస్ లైన్, టెట్రా ప్యాక్‌ల కోసం మరో బాట్లింగ్ లైన్ ఉంటాయి. రెండవ దశలో కంపెనీ ఏడాదికి 12 మిలియన్ కేసుల సామర్థ్యంతో రెండు బాట్లింగ్ లైన్లను ఏర్పాటు చేస్తుంది. చిత్తూరు జిల్లాలో ఒక ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాట్లింగ్ లైన్, రెండు కార్బోనేటెడ్ కూల్ డ్రింక్ బాట్లింగ్ లైన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే విస్తరించిన ప్లాంట్‌లో కోకా-కోలా, థమ్స్ అప్, స్ప్రైట్, ఫాంటా, లిమ్కా, కిన్లీ వాటర్ ఆరు బ్రాండ్‌లను తయారు చేస్తున్నారు. కొత్తగా విస్తరించనున్న ప్లాంట్ కోసం అదనంగా భూసేకరణ చేయరు.. ప్రస్తుతం ఉన్న ప్లాంట్ ప్రాంగణంలోనే విస్తరించనున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# మోడీ పుట్టిన రోజు.. సీఎం చంద్రబాబు ఏం చేశారంటే!



ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టిన రోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా బీజేపీ నాయకులు.. ఎన్డీయే కూటమి భాగస్వామ్య పార్టీలకు చెందిన నేతలు భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్డీయే కూటమికి భాగస్వామ్య పార్టీగా ఉన్న టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఎక్కడా తగ్గలేదు. ఆయన కూడా మోడీ కోసం.. ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో గురువారం ఆయన ప్రధాని సొంత నియోజకవర్గం యూపీలోని వారణాసిలో పర్యటించారు.కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ థామీలతో కలిసి.. కాశీ విశ్వనాథ మందిరానికి చేరుకున్న సీఎం చంద్రబాబు.. ప్రధాని మోడీ మరింత కాలం ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ.. ఆయన పాలన ఈ దేశానికి మరింత అవసరమని పేర్కొంటూ.. ఆ మేరకు చల్లగా చూడాలని కాంక్షిస్తూ.. విశ్వనాథుడికి భారీ అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు కూడా చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రత్యకంగా అన్నదానం నిర్వహించడం.. అది కూడా మోడీ పేరుపైనే కావడం గమనార్హం.లక్ష రూపాయలను కాశీ విశ్వనాథ మందిరం అన్నదాన సేవకు సీఎం చంద్రబాబు విరాళంగా ఇచ్చారని ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ పండితులు చంద్రబాబును ఆశీర్వదించి.. ప్రసాదాలు అదించారు. అనంతరం.. .ప్రధాని మోడీ 25 ఏళ్ల పాలనా(12 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 13 సంవత్సరాలు ప్రధాన మంత్రిగా..) ప్రస్థానంపై వారణాసిలో వాద్నగర్ సేవాయాత్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఇలా.. మోడీ పట్ల చంద్రబాబు తన వినయ విధేయతలను చాటుకున్నారు.

**ఇంటింటా దీపం..**

మరోవైపు.. దేశవ్యాప్తంగా ఇంటింటా దీపం వెలిగించనున్నారు. ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకుని గురువారం సాయంత్రం 6-7 గంటల మధ్య ప్రతి ఇంట్లోనూ.. కుటుంబసభ్యులు ప్రధాని కోసం ప్రార్థించాలని.. ఇంటింటా దీపం వెలిగించాలని ప్రముఖులు సైతం పిలుపునిచ్చారు. వీరిలో స్టార్ షట్లర్ పీవీ సింధు, నటుడు బ్రహ్మానందం, రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ వంటివారు ఉండడం గమనార్హం.

# ‘మీరు ఫైర్’.. ఒక్క కాల్‌తో మొత్తం ఇండియా టీమ్‌కు షాక్



సూర్యాస్తమయం అయ్యి.. ఆఫీస్ పని ముగించుకుని హాయిగా నిద్రపోదామనుకున్న ఆ ఉద్యోగులకు ఆ రాత్రి ఒక కాళరాత్రిగా మారుతుందని ఊహించలేదు. కుటుంబాలను పోషించుకోవడానికి.. కష్టపడి ఆఫీస్ లక్ష్యాలను చేరుకోవడానికి నిత్యం శ్రమిస్తున్న ఆ చేతులకు అకస్మాత్తుగా గులాబీ రంగు లేఖలు అందుకునే పరిస్థితి వచ్చింది. కేవలం ఐదు నిమిషాల నిడివి ఉన్న ఒక్క గూగుల్ మీట్ కాల్.. దాదాపు 80 కుటుంబాల వెలుగులను ఒక్కసారిగా ఆర్పివేసింది.అమెరికాకు చెందిన ఒక ప్రముఖ ఫైనాన్షియల్ కంపెనీలో భారతదేశం నుంచి కస్టమర్ సర్వీస్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇటీవల ఎదురైన ఘోరమైన అనుభవమిది. "ఆపరేషనల్ కారణాల వల్ల ఈరోజు ఇంటి నుంచే పని చేయండి" అని కంపెనీ చెప్పినప్పుడు ఉద్యోగులు అది ఒక సాధారణ రోజు అనుకున్నారు. కానీ రాత్రి 9:30 గంటలకు అకస్మాత్తుగా ఒక మీటింగ్ ఆహ్వానం వచ్చింది. ఆ మీటింగ్‌లోకి వెళ్లిన ఐదు నిమిషాల్లోనే "ఇండియా టీమ్ మొత్తాన్ని తొలగిస్తున్నాం" అనే పిడుగు లాంటి వార్త వినాల్సి వచ్చింది.సంస్థ కోసం పగలు రాత్రి తేడా లేకుండా కష్టపడి పనిచేసిన ఉద్యోగులకు.. కనీసం ఆవేదన వ్యక్తం చేసే అవకాశం కూడా ఇవ్వకుండా మీటింగ్ ముగించారు. 'పనితీరు సరిగా లేదు' అని కంపెనీ నెపం తోసేసే ప్రయత్నం చేసినప్పటికీ నిత్యం ఒత్తిడితో సతమతమవుతూ సంస్థను నడిపించిన బాధితులు ఈ నెపాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. సంవత్సరం కంటే తక్కువ సర్వీస్ ఉన్న కొత్త ఉద్యోగులకు కనీస సెవెరెన్స్ పరిహారం కూడా ఇవ్వకుండా రోడ్డున పడేయడం కార్పొరేట్ ప్రపంచంలోని కనికరం లేని నైజానికి అద్దం పడుతోంది.ఒక్క డిజిటల్ కాల్‌తో వందలాది మంది భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడం.. భారతదేశంలోని బీపీఓ, కస్టమర్ సర్వీస్ రంగాలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఉద్యోగ అభద్రతను తెలియజేస్తోంది. ఈ వార్త ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. కష్టపడే ఉద్యోగుల పట్ల కంపెనీలు చూపుతున్న ఈ రకమైన నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

# దేశంలో ఫస్ట్ టైమ్.. ఇందిరను మించి.. మోడీ ‘భక్తి’!

దేశాన్ని చాలా మంది ప్రధానులు పాలించారు. అయితే.. వారిలో ఇందిరమ్మ మాత్రమే వ్యక్తిపూజలకు.. ప్రశంసలకు ఒక రకంగా చెప్పాలంటే భజనకు పెద్దపీట వేసుకున్నారు. తనను ప్రశంసించేవారు.. తన పేరును పఠించే వారిని మాత్రమే ఇందిరమ్మ చేరువ చేసేవారు. తన విషయంలో ఏ చిన్న తేడా వచ్చినా.. పక్కన పెట్టేవారు. ఇది ఆ సేతు హిమాచలం వరకు.. ఇందిరమ్మ హయాంలో నడిచింది. ఇదే.. ఉమ్మడి ఏపీలో తెలుగు వారి ఆత్మగౌరవంగా నినదించి.. టీడీపీ ఆవిర్భవించింది.ఇక, ఇప్పుడు ప్రధాని నరేంద్రమోడీ.. ఇందిరమ్మను మించిపోయారా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. ఈ రోజు (గురువారం సెప్టెంబరు 17) ప్రధాని మోడీ పుట్టినరోజు 76వ వసంతంలోకి ఆయన అడుగు పెడుతున్నారు. అ యితే.. ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబరాలు చేయడం.. అగ్ర నాయకు లైన బీజేపీ జాతీయ అధ్యక్షుడి నుంచి పలువురు కేంద్ర మంత్రుల వరకు రక్తదానాలు చేయడం.. పాలాభిషేకాలు నిర్వహించడం వంటివి చర్చకు వస్తున్నాయి. ముఖ్యంగా ఆలయాల్లో దేవుళ్లకు పూజలు కూడా చేస్తున్నారు. ఇక, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారు సైతం.. ప్రధానిని ఆకాశానికి ఎత్తేశారు. కేంద్ర మంత్రుల నుంచి అధికారుల వరకు కూడా ప్రధానిని ప్రశంసలతో ముంచెత్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మోడీ పుట్టిన రోజును దేశానికి పులిమేశారనే చెప్పాలి. 2014కు ముందు.. తర్వాత అన్నట్టుగా.. మోడీ పాలనపై ప్రశంసలు గుప్పించారు. ఆయన పాలనతోనే దేశం ముందుకు సాగుతోందన్నారు. ఇలా.. దేశంలో ఒక ప్రధాని పుట్టిన రోజును.. చేసుకోవడం.. బహుశ



ఇదే తొలిసారి అయి ఉంటుందని పలువురు చెబుతున్నారు.

**సెలబ్రిటీలు సైతం..**

ఇక, సెలబ్రిటీల విషయానికి వస్తే.. వారు సైతం ప్రధానిని ఆకాశానికి ఎత్తేశారు. సబ్‌కా సాత్.. సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా ప్రయాస్.. నినాదంతో దేశాన్ని నవనవోన్మేష మార్గంలో ముందుకు నడిపిస్తున్న దార్శనిక నాయకుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటూ.. తెలుగు ప్రముఖుల నుంచి జాతీయ స్థాయి క్రికెటర్ల వరకు ఆయనను ప్రశంసించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా దేశాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు నడిపించడమే కాకుండా.. గత పాలకులకు భిన్నంగా ప్రజలకు నచ్చిన.. ప్రజలు మెచ్చిన నేతగా వరుస విజయాలు సాధించి.. సరికొత్త రికార్డులు సృష్టించారని పేర్కొనడం గమనార్హం.

# మోదీ కృషిని గుర్తించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..



ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత్--రష్యా మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మోదీ వ్యక్తిగతంగా చేసిన కృషిని పుతిన్ ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికపై మోదీకి ఉన్న ప్రాధాన్యాన్ని కూడా ప్రస్తావిస్తూ ఆయన అభినందనలు తెలిపారు.

రష్యా రాయబార కార్యాలయం పంచుకున్న పుతిన్ సందేశంలో.. మోదీకి తన దేశ ప్రజల్లో ఎంతో గౌరవం ఉందని.. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆయనకు గణనీయమైన ప్రభావం.. ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. భారత్--రష్యా మధ్య ఉన్న "ప్రత్యేక, విశిష్ట వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని" మరింత బలోపేతం చేయడంలో మోదీ చేసిన వ్యక్తిగత కృషిని తక్కువగా అంచనా వేయలేమని పుతిన్ పేర్కొన్నారు.

**మోదీ రాజకీయ పరిజ్ఞానం.. ముందుచూపు అద్భుతం**


ఇటీవల ఢిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీతో జరిగిన సమావేశాన్ని కూడా పుతిన్ తన సందేశంలో ప్రస్తావించారు. భారత్ పర్యటన సందర్భంగా తనకు, రష్యా ప్రతినిధి బృందానికి మోదీ అందించిన ఆతిథ్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మోదీతో జరిగిన చర్చలు ఎంతో సారవంతంగా, స్పష్టంగా, నిర్మాణాత్మకంగా సాగాయని పుతిన్ పేర్కొన్నారు. అంతేకాదు.. మోదీతో మాట్లాడటం తనకు ఎప్పుడూ సంతోషాన్నిస్తుందని.. ఇటీవల జరిగిన చర్చలు మరోసారి ఆయన అసాధారణ రాజకీయ పరిజ్ఞానం, ముందుచూపును స్పష్టంగా చూపించాయని పుతిన్ వ్యాఖ్యానించారు. భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై భవిష్యత్తులోనూ నిర్మాణాత్మక సహకారాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**బ్రిక్స్ సదస్సులో కీలక భేటీ**

సెప్టెంబర్ 12--13 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు మోదీ ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా పుతిన్ ఢిల్లీకి వచ్చారు. సదస్సు సందర్భంగా మోదీ--పుతిన్ ద్వైపాక్షిక భేటీ కూడా జరిగింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఇంధనం, మౌలిక సదుపాయాలు, సాంకేతికత, రక్షణ తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంచే అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.ప్రస్తుతం అంతర్జాతీయంగా వాణిజ్యం, ఇంధనం, భౌగోళిక రాజకీయ పరిణామాలపై ఒత్తిళ్లు కొనసాగుతున్న సమయంలో మోదీ పుట్టినరోజున పుతిన్ చేసిన ఈ వ్యాఖ్యలు భారత్--రష్యా సంబంధాల్లో ఉన్న ఉన్నత స్థాయి రాజకీయ అనుబంధాన్ని మరోసారి వెల్లడించాయి. రాబోయే రోజుల్లోనూ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాల్లో సహకారం కొనసాగుతుందని రష్యా అధ్యక్షుడి సందేశం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా పుతిన్‌తో పాటు పలువురు దేశాధినేతలు, భారత రాజకీయ ప్రముఖులు కూడా శుభాకాంక్షలు తెలిపారు.

# సక్సెస్ సాలా.. ఏపీకి కోకా-కోలా!
# రూ.1,127 కోట్లతో రెండు పరిశ్రమలు!

ఏపీలో పెట్టుబడుల జోరు కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, సులభతర వ్యాపార నిర్వహణకు ఆకర్షితులై ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వరుసగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా, ప్రపంచ ప్రసిద్ధి చెందిన హిందుస్తాన్ కోకా-కోలా బెవరేజెస్ రూ.1,127 కోట్లతో విజయనగరంలో కొత్త పరిశ్రమతోపాటు చిత్తూరు జిల్లాలో ఉన్న పరిశ్రమ విస్తరణకు ప్రభుత్వంతో అవగాహన కుదుర్చుకుందని చెబుతున్నారు. కోకో-కోలా ప్రతిపాదనలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ ఐ అధికారికంగా ఆమోదం తెలిపిందని ప్రభుత్వ వర్గాల సమాచారం.



**పాలసీల ప్రభావంతో తరలివస్తున్న దిగ్గజాలు**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమల్లోకి తెచ్చిన 'ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ పారిశ్రామికవేత్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నయని అంటున్నారు. కేవలం సంప్రదాయ రంగాలకే పరిమితం కాకుండా, మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో విలువ ఆధారిత పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. పారదర్శకమైన విధానాలు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండటంతోనే కోకా-కోలా వంటి దిగ్గజ కంపెనీలు భారీ విస్తరణకు మొగ్గు చూపుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఎక్కడెక్కడ ఎంత పెట్టుబడి?**

కోకా-కోలా సంస్థ ప్రకటించిన రూ.1,127 కోట్ల పెట్టుబడిని రాష్ట్రంలోని రెండు వేర్వేరు ప్రాంతాలకు కేటాయించారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో పారిశ్రామిక కార్యకలాపాలను మరింత ఉత్తేజితం చేసేలా రూ.842 కోట్ల వ్యయంతో విజయనగరం జిల్లాలో అత్యాధునిక మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇక ఇప్పటికే చిత్తూరు జిల్లాలో కార్యకలాపాలు సాగిస్తున్న కోకా-కోలా ప్రస్తుత ప్లాంట్‌ను మరింత విస్తరించేందుకు రూ.285 కోట్లు వెచ్చించనున్నారు. ఈ రెండు కేంద్రాల ఏర్పాటు ద్వారా దక్షిణ భారతదేశంతో పాటు తూర్పు భారతదేశానికి కూడా బాటిల్ సప్లై చైన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మరింత బలపడనుందని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.

విజయనగరం ప్లాంట్‌లో తొలి దశలో మూడు బాట్లింగ్ లైన్లను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా సంవత్సరానికి దాదాపు 18 మిలియన్ కేసుల కార్బొనేటెడ్ సాఫ్ట్ డ్రింక్స్, జ్యూసులు, టెట్రా-ప్యాక్ ఉత్పత్తులు తయారవుతాయి. రెండో దశలో మరో రెండు బాట్లింగ్ లైన్లను జోడించి, అదనంగా మరో 12 మిలియన్ కేసుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచనున్నారు. శ్రీకాళహస్తి ప్లాంట్‌లో ఒక ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ లైన్‌తో పాటు, రెండు కొత్త కార్బొనేటెడ్ సాఫ్ట్-డ్రింక్ లైన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ కోకా-కోలా, థమ్స్ అప్, స్ప్రైట్, ఫాంటా, లిమ్కా కిన్లే వంటి ప్రముఖ బ్రాండ్లు తయారవుతాయి.

**మెరుగవుతున్న ఉపాధి అవకాశాలు**

ఈ తరహా భారీ ప్రాజెక్టుల రాకతో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తుండటంతో స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలపడటమే కాకుండా, అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సమర్థవంతమైన పాలసీలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం రానున్న రోజుల్లో ఏపీని దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక హబ్‌గా మారుస్తాయనడంలో సందేహం లేదని అంటున్నారు.

భారత్ మళ్లీ నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థవైపు మళ్లనుందా? గత దశాబ్దకాలంలో భారతీయుల చెల్లింపుల విధానాన్నే సమూలంగా మార్చేసి, ప్రపంచానికి భారత్ అందించిన అతిపెద్ద ఆవిష్కరణల్లో ఒకటిగా నిలిచిన యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్).. ఇకపై పూర్తిగా ఉచితం కాదు. అక్టోబర్ 15 నుంచి రూ.2,000 కంటే ఎక్కువ విలువైన యూపీఐ లావాదేవీలపై వ్యాపారులు 0.4 శాతం యూజర్ రుసుము (మర్చంట్ డిస్కౌంట్ రేట్) చెల్లించాల్సి ఉంటుంది. యూపీఐని 2016 ఏప్రిల్ 11న ప్రారంభించినా, ఈ భావనపై పని 2012లోనే మొదలైంది. నందన్ నీలేకని నేతృత్వంలో బ్యాంకర్లు, పరిశ్రమ నిపుణుల బృందం మొబైల్ ఫస్ట్, పరస్పర అనుసంధాన చెల్లింపుల వ్యవస్థను రూపొందించేందుకు కృషి చేసింది. అయితే దీని విజయం మాత్రం, నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు 2020 జనవరి 1న ప్రభుత్వం యూపీఐపై ఎండీఆర్‌ను పూర్తిగా రద్దు చేసిన తర్వాతే వచ్చింది. కొద్ది సంవత్సరాల్లోనే యూపీఐ అపారమైన విజయాన్ని సాధించింది. వీధి వ్యాపారుల నుంచి పెద్ద రిటైలర్ల వరకు అందరూ మొబైల్ ఫోన్ల ద్వారా తక్షణమే డబ్బు అందుకోవడం మొదలుపెట్టారు. అయితే ఈ వ్యయాన్ని ఎక్కువగా భరించింది మాత్రం ప్రభుత్వం, బ్యాంకులు, చెల్లింపుల కంపెనీలే. ఎన్‌పీసీఐ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అంచనా ప్రకారం, సర్వర్లు, బ్యాండ్‌విడ్త్, మోసాల నివారణ, బ్యాంకు సాంకేతిక మద్దతువంటి వాటికి యూపీఐని నిర్వహించేందుకు ఏటా సుమారు రూ.20,000 కోట్లు ఖర్చవుతున్నట్టు పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2026 ఆగస్టు నెలలోనే యూపీఐ ద్వారా 2,451 కోట్ల లావాదేవీలు, రూ.29.9 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయంటే, ఈ వ్యవస్థ ఎంత భారీస్థాయికి చేరుకుందో అర్థమవుతుంది. ప్రస్తుతం భారత్‌లో దాదాపు 85 శాతం రిటైల్ లావాదేవీలు యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ఇంతటి విజయవంతమైన నమూనాను ఏ ప్రభుత్వమైనా మార్చడం అత్యంత కష్టతరమైన పనే. అయితే ఈ వ్యయాన్ని పంచుకుంటున్న బ్యాంకులు మాత్రం, భరించగలిగే వారి నుంచైనా కనీసం కొంత రుసుము వసూలు చేసేందుకు అనుమతించాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాయి.

అక్టోబర్ 15నుంచి కొన్ని యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్‌ను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయం, యూపీఐ వ్యవస్థలో ఉన్న సంపూర్ణ సున్నా-రుసుము విధానానికి తెరదించినప్పటికీ, వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలు మాత్రం ఉచితంగానే కొనసాగేలా ఇది జాగ్రత్త వహించింది. ఇతర విభాగాల్లో కూడా ఎండీఆర్ పరిధి అత్యంత పరిమితంగానే ఉంటుంది. ఇది కేవలం రూ.2,000 దాటిన వ్యక్తి-వ్యాపారి (పీ2ఎం) లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుంది. ఈ రుసుమును కస్టమర్ కాకుండా వ్యాపారే చెల్లించాల్సి ఉంటుంది. యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారా నెలకు రూ.లక్ష వరకు ఆదాయం పొందే చిన్న వ్యాపారులకు కూడా మినహాయింపు లభించింది. రైల్వేలు, ఇంధనం, టెలికాం, బీమా, యుటిలిటీలు, విద్య, వ్యవసాయ ఉత్పాదకాల వంటి అత్యవసర, తక్కువ మార్జిన్ రంగాలకు రుసుము లావాదేవీకి కేవలం రూ.5కే పరిమితం చేశారు. రూ.75,000 లేదా అంతకంటే ఎక్కువ

## యూపీఐకి రుసుం మలుపు

లావాదేవీలపై ప్రామాణిక ఎండీఆర్‌ను గరిష్ఠంగా రూ.300కే పరిమితం చేయనున్నారు. అంటే రూ.3,000 చెల్లింపుపై రూ.12 మాత్రమే ఎండీఆర్‌గా ఉండగా, రూ.లక్ష చెల్లింపు రూ.400కు బదులు గరిష్ఠంగా రూ.300 మాత్రమే వసూలు చేస్తారు. మొత్తం వ్యాపారి లావాదేవీల్లో కేవలం నాలుగు శాతం మాత్రమే దీని ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎండీఆర్ ప్రభావానికి గురికాకుండా అన్ని రక్షణ చర్యలు తీసుకున్నామని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. అయితే అసలైన సవాలు మాత్రం ఈ రక్షణ చర్యలను అమలు చేయడంలోనే ఉంటుంది. కొంతమంది వ్యాపారులు కొన్ని అదనపు రూపాయలు వసూలు చేసేందుకు అన్ని లావాదేవీలపైనా "యూపీఐ చార్జి" విధించి ఈ రుసుమును తిరిగి రాబట్టుకునేందుకు ప్రయత్నించవచ్చు. నగదు చెల్లింపులకు డిస్కౌంట్లు ఆఫర్ చేయడం, లేదా బిల్లులను రూ.2,000 కంటే తక్కువ మొత్తాలుగా విభజించడం వంటి పద్ధతులను వారు అనుసరించే అవకాశముంది. ఇలాంటి పద్ధతులు ఈ విధానాన్ని, ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించే దిశగా సాధించిన పురోగతిని రెండింటినీ దెబ్బతీస్తాయి.

ఎండీఆర్‌ను వినియోగదారులపైకి బదిలీ చేయకూడదన్న ప్రభుత్వ ఆదేశానికి, అందుబాటులో ఉండే ఫిర్యాదు వ్యవస్థ, పదేపదే ఉల్లంఘనలకు పాల్పడేవారికి జరిమానాలు తప్పనిసరిగా తోడు కావాలి. ఈ పరివర్తనను ప్రభుత్వం సమర్థంగా నిర్వహించలేకపోతే, భారత్ మళ్లీ ప్రధానంగా నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారే ప్రమాదముంది. అలా జరిగితే, కేవలం కొన్ని రూపాయల కోసం అత్యంత విజయవంతమైన యూపీఐ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్న నిందను ప్రభుత్వం మోయాల్సి వస్తుంది. ఇది బంగారు గుడ్లు పెట్టే బాతును చంపేసిన అత్యాశాపరుడి కథను తలపిస్తుంది.

అయితే ఎన్‌పీసీఐ ఈ ఎండీఆర్ ఆదాయంలో 5 శాతాన్ని చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో యూపీఐ వినియోగాన్ని విస్తరించేందుకు ప్రత్యేక నిధిగా కేటాయించడం ఒక సానుకూల అంశం. పేటీఎం, పైన్ ల్యాబ్స్, ఫోన్‌పే, రేజర్‌పే వంటి ఫిన్‌టెక్ కంపెనీలకు కూడా ఈ మార్పు కొత్త ఆదాయ అవకాశాలను సృష్టించనుంది. ఎందుకంటే ఈ రుసుము యూపీఐ పర్యావరణ వ్యవస్థలోని భాగస్వాముల మధ్య పంపిణీ అవుతుంది. బ్రెజిల్‌లోని పిక్స్ చెల్లింపుల వ్యవస్థ 0.22 శాతం ఎండీఆర్‌తో కూడా వేగంగా వృద్ధి చెందుతున్న ఉదాహరణను చూస్తే, స్వల్ప రుసుము యూపీఐ వృద్ధిని పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చున్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. అయినప్పటికీ, భారత్‌లాంటి విభిన్న ఆర్థిక వర్గాలున్న దేశంలో ఈ మార్పును జాగ్రత్తగా, పారదర్శకంగా అమలు చేయడమే అసలైన సవాలు. చిన్న వ్యాపారులు, పేద వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ విధానం లక్ష్యాన్ని నెరవేర్చాలంటే, ప్రభుత్వం అమలు యంత్రాంగంపై నిరంతర నిఘా ఉంచడం, ఉల్లంఘనలను కఠినంగా అరికట్టడం అత్యవసరం. డిజిటల్ చెల్లింపుల విప్లవాన్ని కొనసాగిస్తూనే, యూపీఐ వ్యవస్థ ఆర్థికంగా స్థిరంగా, దీర్ఘకాలికంగా నిలదొక్కుకునేలా చూడటమే ప్రభుత్వం ముందున్న అసలైన లక్ష్యం కావాలి.

---

**పనికొచ్చే పలుకు**



## ఫిట్‌నెస్‌కు లిట్మస్ టెస్ట్!

***జిమ్‌లో కాదు... డైనింగ్ టేబుల్ దగ్గరే అసలైన పరీక్ష!***

ఒక బర్గర్ ఫొటో కనిపించింది... ఆర్డర్ చేద్దామనిపించింది.

ఒక కేక్ ముక్క కనిపించింది... 'ఈరోజొక్కటే కదా!' అనిపించింది.

'అందరూ తింటున్నారు.. నేనొక్కడినే ఎందుకు?' అనిపిస్తోంది.

ఇదే నేటి లైఫ్‌స్టైల్. ఫుడ్ ఇప్పుడు ఆకలి తీర్చే వస్తువు మాత్రమే కాదు. అది ఒక మూడ్, ఒక ఎక్స్‌పీరియన్స్, ఒక సోషల్ ట్రెండ్. ముఖ్యంగా జెన్ జెడ్ ప్రపంచంలో ఫుడ్ రీల్స్, ఫుడ్ వ్లాగ్స్, డెలివరీ యాప్స్, కేఫ్ కల్చర్.. తినాలనే కోరికను మరింత పెంచుతున్నాయి. ఆకలి లేకున్నా స్క్రీన్‌పై కనిపించే ఫుడ్ మెదడులో ఆకలిని సృష్టిస్తోంది.

ఇక్కడే అసలైన ఫిట్‌నెస్ టెస్ట్ మొదలవుతుంది.

జిమ్‌లో ట్రైనర్ చెప్పిన ఎక్సర్‌సైజ్ చేయడం ఒక విషయం. కానీ ఇంటికి వెళ్లిన తర్వాత 'ఇంత వర్కౌట్ చేశాను కదా.. ఏదైనా తినొచ్చు' అనే మనసును కంట్రోల్ చేయడం మరో విషయం. శరీరాన్ని కదిలించడం కంటే, మనసును ఆపుకోవడం చాలాసార్లు కష్టం. అయితే ఆహార నియంత్రణ అంటే నచ్చిన ప్రతిదానికీ దూరంగా ఉండటం కాదు. డైట్ పేరుతో జీవితాన్ని శిక్షగా మార్చుకోవాల్సిన అవసరం కూడా లేదు. అసలు విషయం ఒక్కటే -'నాకు ఇది కావాలి'కి, 'నా శరీరానికి ఇది అవసరం'కి మధ్య తేడా తెలుసుకోవడం.

ఆకలి లేకుండా తినకపోవడం. కడుపు నిండిన తర్వాత ఆపుకోవడం. ప్రతిరోజూ జంక్‌ఫుడ్‌ను అలవాటుగా మార్చుకోకపోవడం. ఇంటి ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వడం. తీపి కనిపించిన ప్రతిసారీ దానిని తిరస్కరించాల్సిన అవసరం లేకున్నా.. ప్రతి కోరికను వెంటనే తీర్చుకోవాల్సిన అవసరం లేదని తెలుసుకోవడం. ఇవి చిన్న విషయాల్లా కనిపిస్తాయి. కానీ లైఫ్‌స్టయిల్‌ను మార్చేది పెద్ద నిర్ణయాలు కాదు.. ప్రతిరోజూ తీసుకునే చిన్న నిర్ణయాలే.


నిజానికి ఫిట్‌నెస్ అనేది అద్దంలో కనిపించే శరీరం గురించి మాత్రమే కాదు. ఉదయం లేవగానే తేలికగా అనిపించడం, రోజంతా యాక్టివ్‌గా ఉండటం, మెట్లు ఎక్కినప్పుడు శరీరం సహకరించడం, మంచి నిద్ర, మెరుగైన మూడ్, మన మీద మనకు పెరిగే నమ్మకం.. ఇవన్నీ ఫిట్‌నెస్‌లో భాగమే. అందుకే ఫిట్‌నెస్‌ను ఒక '30 డేస్ ఛాలెంజ్'గా కాకుండా 'లైఫ్‌టైమ్ హ్యాబిట్'గా చూడాలి. ఈరోజు ఒక మంచి ఎంపిక. రేపు మరో మంచి ఎంపిక. అలా రోజులు గడిచేకొద్దీ మన ఎంపికలే మన లైఫ్‌స్టయిల్‌ను నిర్మిస్తాయి. ఫిట్‌గా ఉండటం అంటే ఎప్పుడూ ఎక్కువ చేయడం కాదు. అవసరం లేనప్పుడు 'వద్దు' అని చెప్పగలగడం కూడా. జిమ్‌లో మనం శరీరానికి ట్రైనింగ్ ఇస్తాం. డైనింగ్ టేబుల్ దగ్గర మాత్రం మనసుకు ట్రైనింగ్ ఇస్తాం. అక్కడే మొదలవుతుంది అసలైన ఫిట్‌నెస్.

*Fitness is not a goal.*
*It's a way of life.*

---

# అక్షరాలా అగ్నిగుండంలా.. భారత్

మన దేశంలో ఒకనాటి ప్రసిద్ధ జోక్ ఏంటంటే.. ఉత్తర భారతదేశంలో వేసవి, వర్షాకాలం, శీతాకాలం అనే మూడు ఋతువులుంటే, ద్వీపకల్ప భారతదేశంలో మాత్రం వేడి, మరింత వేడి, అత్యంత వేడి అనే మూడు ఋతువులు ఉంటాయని! మార్చి చివరినుంచి మే చివరి వరకు దక్షిణ భారతదేశం మొత్తాన్ని అంటుకుపోయేలా చెమటలు పట్టించే తేమతో కూడిన వాతావరణం కమ్మేస్తుండటంతో, తేలికపాటి వాతావరణ పరిస్థితులకు అలవాటుపడిన సందర్శకుల మనసుల్లో ఈ అభిప్రాయం శాశ్వతంగా నాటుకుపోయింది. తమ పర్యాటక, వినోద యాత్రలను కొనసాగించాలంటే వారికి దీన్ని భరించడం తప్ప వేరే మార్గం లేకుండేది. ప్రస్తుతం, ఎల్‌నినో ప్రభావం దేశంలోని అన్ని వర్గాల ప్రజలపైనా అప్పుడే కనిపిస్తోంది. లోటు వర్షపాతం ఈ ఏడాది చివరి త్రైమాసికంలో అనేక సరఫరా గొలుసులను దెబ్బతీసే ప్రమాదం పొంచి ఉంది. దీనికి తోడు, విపరీతమైన వేడి విద్యుత్ సరఫరాపై ఒత్తిడి పెంచుతూ, దేశవ్యాప్తంగా గృహాల్లో తలసరి వినియోగాన్ని పెంచేసింది. ఇప్పుడు వెలువడిన ఒక కొత్త విశ్లేషణ ప్రకారం, జూన్-ఆగస్టు మధ్య కాలంలో వాతావరణ మార్పువల్ల కలిగిన ప్రమాదకర వేడిమికి కనీసం 30 రోజుల పాటు గురైన ప్రజల సంఖ్యలో (సుమారు 11.7 కోట్లు) ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఆసియా దేశాల్లో చైనా (9.4 కోట్లు), ఇండోనేషియా (8.3 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉండగా, భారత్ ఈ జాబితాలో స్పష్టంగా అగ్రభాగాన నిలవడం ఆందోళనకరమైన అంశం.





1991-2020 కాలంతో పోలిస్తే ఒక స్థానిక ప్రాంతంలో నమోదైన ఉష్ణోగ్రతల్లో 90 శాతంకంటే ఎక్కువ వేడిగా ఉండే రోజులను ఈ అధ్యయనం ప్రమాదకర వేడి రోజులుగా నిర్వచించింది. వేడివల్ల ఆరోగ్య ప్రమాదాలు పెరగడం మొదలయ్యే స్థాయి ఇది. ఖండాల వారీగా చూస్తే, ప్రమాదకర వేడికి గురైన అత్యధిక జనాభా ఆసియాలోనే నమోదైంది. ఖండం జనాభాలో 58 శాతంమంది, అంటే 280 కోట్లమంది, కనీసం 30 రోజులపాటు ఈ ప్రమాదకర వేడికి గురయ్యారని విశ్లేషణ పేర్కొంది. స్వతంత్ర శాస్త్రవేత్తలు, సమాచార నిపుణుల బృందమైన క్లైమేట్ సెంట్రల్ తాజాగా విడుదల చేసిన 'రిస్కీ హీట్ యాడెడ్ బై క్లైమేట్ చేంజ్: జూన్ టు ఆగస్ట్ 2026' నివేదిక ప్రకారం, ఈ ఏడాది జూన్-ఆగస్టు మధ్య భారత్‌లో సగటు ఉష్ణోగ్రత 1991-2020 సగటుతో పోలిస్తే 0.7 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదైంది. ఈ వేసవిలో సగటు భారతీయుడు వాతావరణ మార్పు తీవ్రంగా ప్రభావితం చేసిన ఉష్ణోగ్రతలను సుమారు 39 రోజులపాటు అనుభవించాడని కూడా ఈ అధ్యయనం వెల్లడించింది. అత్యంత ప్రమాదకర వేడి రోజులు నమోదైన నగరాల్లో శ్రీనగర్ (53 రోజులు) అగ్రస్థానంలో నిలవగా, చెన్నై (40 రోజులు), రాజ్‌కోట్ (29), అమృత్‌సర్ (29), లక్నో (27) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. వాతావరణ మార్పు తీవ్రంగా ప్రభావితం చేసిన అత్యధిక రోజులు (86 రోజులు) ముంబైలో నమోదైనట్టు ఈ నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే, జూన్-ఆగస్టు మధ్య కాలంలో 150 కోట్లకు పైగా ప్రజలు కనీసం 30 రోజుల పాటు వాతావరణ మార్పు వల్ల కలిగిన ప్రమాదకర వేడిని అనుభవించారు.

**వాతావరణ మార్పు అనేది ఒక సుదూర భవిష్యత్తు ముప్పు కాదని, అది ఇప్పటికే మన నిత్యజీవితంలో భాగమైపోయిందని గుర్తించాల్సిన తరుణమిది. ఈ వాస్తవాన్ని అంగీకరించి, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే, రాబోయే వేసవులు ఇంతకంటే మరింత కఠినతరంగా మారే ప్రమాదముంది!**

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సాంప్రదాయకంగా చల్లని ప్రాంతంగా పేరొందిన శ్రీనగర్‌వంటి ప్రదేశాలు కూడా వాతావరణ మార్పు పట్టులో చిక్కుకుపోయినట్టు కనిపిస్తుండగా, సాధారణంగా వేడి ప్రాంతమైన చెన్నైవంటి నగరాలు తమ నివాసితుల బాధను మరింత ఎక్కువ రోజుల ప్రమాదకర వేడితో పొడిగించాయి. వాస్తవానికి, గత ఏడు దశాబ్దాల్లోనే శ్రీనగర్ తన అత్యధిక జూలై ఉష్ణోగ్రతను నమోదు చేసుకుని, పాదర్శకంగా వాతావరణ మార్పు ప్రభావాన్ని ప్రదర్శించింది. ఇది చాలామంది పర్యావరణ కార్యకర్తలను, నిపుణులను లోతైన ఆలోచనలో పడేసి ఉంటుంది. వారు ఇప్పటివరకు స్వయంచాలకంగా చేసుకుంటూ వచ్చిన అంచనాలకు మించి ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. అలాగే, మానవ మనుగడ అంతానికి తరచుగా జోస్యం చెప్పే వినాశన ప్రవక్తలు కూడా, పరిస్థితులు తమ వాదనలకు అనుకూలంగా కనిపిస్తున్న నేపథ్యంలో, తమ వాదనలను మరోసారి సరిచూసుకోవాల్సి ఉంటుంది. జీవితానికి తనదైన పిచ్చిలోనూ ఒక పద్ధతి ఉంది, రాబోయే దశాబ్దాల్లో 'సమర్థులే మనుగడ సాగిస్తారు' అన్నదే జీవన మంత్రంగా మారనుంది. ఈ నేపథ్యంలో, ఉత్తరప్రదేశ్‌లో ఒక్క ఐదు రోజుల వడగాడ్పువల్లే సుమారు 8,056 అదనపు మరణాలు సంభవించే అవకాశం ఉందని ఒక అధ్యయనం అంచనా వేయడం గమనార్హం. ఇది కేవలం నమూనా ఆధారిత అంచనా మాత్రమేనని గుర్తుంచుకోవాలి. మే నెలలో వరుసగా నాలుగు రోజుల పాటు గరిష్ఠ విద్యుత్ డిమాండ్ కొత్త రికార్డులను నెలకొల్పి, మే 21న 270.82 గిగావాట్లకు చేరుకోవడం, ప్రపంచంలోని 50 అత్యంత వేడి నగరాల్లో అన్నీ భారత్‌లోనే ఉండటం (అందులో ఉత్తరప్రదేశ్‌లోనే 26 నగరాలు) వంటివి, వాతావరణ మార్పు కేవలం భవిష్యత్తు సమస్య కాదని, ప్రస్తుత వాస్తవికత అని స్పష్టం చేస్తున్నాయి.

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో, కేవలం అంచనాలు, హెచ్చరికలతో సరిపెట్టుకోకుండా, దీర్ఘకాలిక పరిష్కారాల దిశగా భారత్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వేడిమి ప్రభావాలను ముందస్తుగా అంచనా వేసే జిల్లాస్థాయి హీట్‌వేవ్ మ్యాపింగ్‌ను భారత వాతావరణ శాఖ ఇప్పటికే అందుబాటులోకి తెచ్చినప్పటికీ, దాన్ని క్షేత్రస్థాయిలో సమర్థంగా వినియోగించుకోవడంలో ఇంకా చాలా చేయాల్సి ఉంది. పట్టణ ప్రణాళికల్లో వేడిని తట్టుకునే మౌలిక వసతులు.. పచ్చదనం పెంచడం, చల్లని పైకప్పులు, నీటి వనరుల పరిరక్షణ వంటివి తప్పనిసరి చేయాలి. గ్రిడ్ సామర్థ్యాన్ని పెంచుకోవడం, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను మరింత విస్తృతంగా వినియోగంలోకి తేవడం ద్వారా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను ఎదుర్కోవాలి. అదే సమయంలో, వృద్ధులు, పిల్లలు, రోజువారీ కూలీలు వంటి బలహీన వర్గాలను వడగాడ్పుల నుంచి రక్షించే ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయాలి. చివరిగా, వాతావరణ మార్పు అనేది ఒక సుదూర భవిష్యత్తు ముప్పు కాదని, అది ఇప్పటికే మన నిత్యజీవితంలో భాగమైపోయిందని గుర్తించడమే మొదటి అడుగు. ఈ వాస్తవాన్ని అంగీకరించి, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే, రాబోయే వేసవులు ఇంతకంటే మరింత కఠినతరంగా మారే ప్రమాదముంది! ■

---



నైపుణ్యమే ఎప్పటికీ చెరిగిపోని ఆస్తి!
మీ నైపుణ్యాలు ఎవరూ దోచుకోలేని గొప్ప ఆస్తులు.
మీరు ఎంతటి సంక్లిష్ట సమస్యలను
పరిష్కరించగలిగితే.. అన్ని ఎక్కువ అవకాశాలు మిమ్మల్ని
వెతుక్కుంటూ వస్తాయి. ఏదైనా సాధించగానే
నేర్చుకోవడం ఆపేయకూడదు.
మారుతున్న కాలానికి అనుగుణంగా నిరంతరం కొత్త
విషయాలు నేర్చుకుంటూ, మిమ్మల్ని మీరు
మెరుగుపరుచుకున్నప్పుడే సమాజంలో మీ విలువ
ఎప్పటికీ తగ్గకుండా ఉంటుంది.

-మహాదేవ

---

**వింతల్లో వింతలు**

## ఉప్పు-కారం కలెక్షన్‌లో సూపర్ లేడీ!



ఉప్పు, మిరియాల పొట్లాలను సేకరిస్తూ గిన్నిస్ రికార్డు సాధించడం విన్నారా? అమెరికాలోని విస్కాన్సిన్‌కు చెందిన 67 ఏళ్ల లిండా షుల్జ్ దీన్ని నిజం చేసి చూపించారు! 2024లో 494 జతల పొట్లాలతో రికార్డు సృష్టించిన ఆమె, మరుసటి ఏడాదే సన్నీ మొలీనా చేతిలో టైటిల్ కోల్పోయారు. కానీ పట్టు వదలని లిండా ఈసారి ఏకంగా 754 జతలతో రికార్డును తిరిగి కైవసం చేసుకున్నారు! అర్బీస్ రెస్టారెంట్ పొట్లాలతో మొదలైన ఈ సేకరణలో, హవాయియన్ ఎయిర్‌లైన్స్ షర్టు డిజైన్ పొట్లాలే తనకు అత్యంత ఇష్టమైనవని లిండా చెప్పుకొచ్చారు!

# ఈ ఆహారాలు తింటే రోగనిరోధక శక్తి డబుల్

మన శరీరంలో రెండో మెదడు ఎక్కడ ఉంటుందో తెలుసా? అది మన పొట్ట. పొట్ట ఆరోగ్యంగా ఉంటేనే మన మూడ్ బాగుంటుంది. అన్ని పనులు సజావుగా చేయడానికి శరీరం కూడా సహకరిస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చివరికి చర్మం కూడా కాంతివంతంగా మెరుస్తుంది. కానీ ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ప్రతి ఒక్కరినీ వేధిస్తున్నాయి. వీటన్నింటికీ ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారంలో ఒక ముఖ్యమైన అంశం తగ్గిపోవడమే. అదే 'ఫైబర్' (పీచు పదార్థం). ప్రముఖ గ్యాస్ట్రో స్పెషలిస్ట్ డాక్టర్ పాల్, మన వంటింట్లో దొరికే సాధారణ పదార్థాలతోనే పొట్టను ఎలా క్లీన్ చేసుకోవచ్చో వివరించారు. ఆయన సూచించిన ఆ ఐదు సూపర్ ఫుడ్స్ ఏంటి? ఫైబర్ అనేది జీర్ణవ్యవస్థకు ఒక క్లీనర్ లాగా పనిచేస్తుంది. ఇది మనం తిన్న ఆహారం సాఫీగా కదలడానికి సహాయపడటమే కాకుండా, మన పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని అందిస్తుంది. ఫైబర్ అందించడంలో వేయించిన శనగలు అగ్రస్థానంలో నిలుస్తాయి. ప్రతి 100 గ్రాముల శనగలలో సుమారు 17 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇందులో ఉండే ఇన్‌సోల్యూబుల్ ఫైబర్, ప్రోటీన్ మిమ్మల్ని ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంచుతాయి. వీటిని చిరుతిండిగా నేరుగా తీసుకోవచ్చు లేదా సలాడ్లలో కలుపుకోవచ్చు. మన ఇళ్లలో సాధారణంగా వాడే నల్ల మినుములలో ఒక కప్పుకు 16 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇందులో కరిగే, కరగని ఫైబర్స్ రెండూ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, మన పొట్టలోని మంచి బ్యాక్టీరియాను పోషిస్తాయి. పప్పు మఖానీ లేదా అన్నంలో కలిపి తీసుకోవడం వల్ల గుండెకు కూడా మేలు జరుగుతుంది. చియా విత్తనాలు ఇప్పుడు సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందాయి. కేవలం రెండు టేబుల్ స్పూన్ల చియా విత్తనాల్లో 10 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇవి పొట్టలోకి వెళ్ళగానే జెల్ లాగా మారి జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. బ్లడ్



షుగర్ లెవల్స్ స్థిరంగా ఉండటానికి కూడా ఇవి తోడ్పడతాయి. డాక్టర్ పాల్ వీటిని పెరుగుతో కలిపి తీసుకోవాలని సూచిస్తున్నారు. చూడటానికి చాలా చిన్నవిగా ఉన్నా, రాస్ప్‌బెర్రీస్ ఫైబర్ పవర్‌హౌస్‌లు. ఒక కప్పు రాస్ప్‌బెర్రీస్‌లో 8 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇవి మంచి బ్యాక్టీరియాకు మద్దతు ఇవ్వడమే కాకుండా, శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. వీటిని స్మూతీలలో లేదా ఓట్స్‌లో కలిపి తీసుకోవచ్చు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యాన్ని ఇచ్చే పండు జామ. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మలబద్ధకంతో బాధపడేవారికి ఇది ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. రోజూ

ఒక జామ పండు తినడం వల్ల జీర్ణవ్యవస్థ మొత్తం శుభ్రపడుతుంది. ఆరోగ్యకరమైన పొట్టే సంతోషకరమైన జీవితానికి ఆధారం. డాక్టర్ పాల్ సూచించిన ఈ ఐదు పదార్థాలను మీ రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల జీర్ణ సమస్యల నుండి శాశ్వత ఉపశమనం పొందవచ్చు. ఇవి కేవలం మీ పొట్టనే కాకుండా, మీ పూర్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

## ప్యాకేజీ ఫుడ్‌తో క్యాన్సర్ ముప్పు!



ఆధునిక జీవనశైలిలో మనకు సమయం దొరకడమే కష్టమవుతోంది. అందుకే త్వరగా తయారయ్యే ఇన్స్టంట్ ఫుడ్స్, ప్యాక్ చేసిన పానీయాలు, ఎక్కువ కాలం నిల్వ ఉండే ఆహార పదార్థాల వైపు అందరం మొగ్గు చూపుతున్నాం. కానీ మనం సౌకర్యవంతంగా భావిస్తున్న ఈ ఆహారమే మన ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉందని మీకు తెలుసా?ఆహారం పాడవకుండా, ఎక్కువ కాలం తాజాగా ఉంచేందుకు కంపెనీలు వాడే కొన్ని కెమికల్స్.. నిశ్శబ్దంగా మన శరీరంలో క్యాన్సర్ కణాలను పెంచుతున్నాయని తాజా అంతర్జాతీయ పరిశోధనలో తేలింది. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్, పురుషుల్లో వచ్చే ప్రోస్టేట్ క్యాన్సర్లకు ఈ నిల్వ కారకాలే ప్రధాన శత్రువులని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు ఆ ప్రమాదకరమైన ప్రిజర్వేటివ్స్ ఏంటి? ఫ్రాన్స్‌లోని 'యూనివర్సిటీ పారిస్ సిటీ' పరిశోధకులు సుమారు 1,05,260 మందిపై సుదీర్ఘ కాలం పాటు జరిపిన అధ్యయన ఫలితాలను 'ది బిఎమ్?జె (ఃఓఏ)' జర్నల్‌లో ప్రచురించారు. ప్యాక్ చేసిన ఆహారాల్లో వాడే 17 రకాల ప్రిజర్వేటివ్స్ గురించి వారు పరిశీలించగా, అందులో కొన్ని సాధారణ కెమికల్స్ క్యాన్సర్ రిస్క్‌ను విపరీతంగా పెంచుతున్నట్లు గుర్తించారు. పొటాషియం సోర్బేట్: ఇది మొత్తం క్యాన్సర్ ముప్పును 14 శాతం, రొమ్ము క్యాన్సర్ ముప్పును 26 శాతం పెంచుతున్నట్లు తేలింది.సోడియం నైట్రైట్: మాంసం నిల్వ ఉంచేందుకు వాడే ఈ కెమికల్ వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 32 శాతం ఎక్కువగా ఉంది.పొటాషియం నైట్రేట్: దీని వల్ల రొమ్ము క్యాన్సర్ ముప్పు 22 శాతం పెరుగుతోంది.సల్ఫైట్లు: ఆహారంలో వీటి పరిమాణం ఎక్కువైతే సాధారణ క్యాన్సర్ రిస్క్ 12 శాతం పెరుగుతుంది.అసిటేట్లు: ఇవి రొమ్ము క్యాన్సర్ ముప్పును 25 శాతం పెంచుతాయని పరిశోధనలో వెల్లడైంది. ఆహారం నిల్వ ఉండటానికి వాడే ఈ రసాయనాలు మన శరీరంలోని రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్ (వాపు)ను పెంచి, క్యాన్సర్ కణాలు వృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తాయి. సహజమైన యాంటీ ఆక్సిడెంట్ ప్రిజర్వేటివ్స్ పెద్దగా నష్టం చేయకపోయినా.. సోడియం ఎరిథోర్బేట్ వంటి కొన్ని రసాయనాలు మాత్రం అనారోగ్యానికి కారణమవుతున్నాయి.

## రాత్రి భోజనానికి ఏది ప్రయోజనకరం



రాత్రి పూట అన్నం తింటే బాగుంటుందా? లేదా రోటీ తింటే బాగుంటుందా? అనే ప్రశ్న తలెత్తుతుంటుంది. రాత్రి పూట ఈ రెండింటిలో ఏదీ తీసుకుంటే మంచిది? వీటి శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి? దీనిపై నిపుణులు కీలక విషయాలు వెల్లడించారు. రాత్రి భోజనంలో అన్నం తినాలా లేక రోటీ తినాలా అనేది తరచుగా ప్రజలను కలవరపెట్టే ప్రశ్న. నిపుణులు సమాధానం మీ జీవనశైలి, జీర్ణ సామర్థ్యం, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. రెండూ పోషకమైనవి. కానీ కొన్ని తేడాలు ఏ విందు ఎంపిక ఉత్తమమో నిర్ణయిస్తాయి. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోటీ కంటే బియ్యం వేగంగా జీర్ణమవుతాయి. రాత్రిపూట జీర్ణశక్తి బలహీనంగా ఉంటుంది. అందుకే బియ్యం శరీరంపై ఎక్కువ ఒత్తిడిని కలిగించదు. తెల్ల బియ్యం తేలికగా ఉంటుంది. అలాగే కడుపు, ప్రేగులపై ఒత్తిడిని కలిగించదు. ఇది నిద్రకు కూడా సహాయపడుతుంది. కానీ జాగ్రత్తగా ఉండండి. వడ్డించే పరిమాణాలను అదుపులో ఉంచండి. ఎల్లప్పుడూ పప్పుధాన్యాలు, కూరగాయలను పక్కన పెట్టుకోండి. బ్రెడ్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా గోధుమ, జొన్న లేదా మల్టీగ్రెయిన్ పిండి అయితే. రాత్రిపూట రోటీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు, బరువును నియంత్రించుకోవాలనుకునే వారికి రోటీ మంచిదని నిపుణులు భావిస్తున్నారు. ఇక రోటీలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది. అన్నం త్వరగా జీర్ణమవుతుంది. అందుకే రాత్రిపూట ఆకలిగా ఉన్నవారికి 1-2 రోటీలు మంచి ఎంపిక. బియ్యంలో ఉండే ట్రిప్టోఫాన్ తేలికపాటి విశ్రాంతినిస్తుంది. అందువల్ల రాత్రిపూట తేలికపాటి భోజనాన్ని ఇష్టపడేవారు కొంచెం అన్నం తినవచ్చు. బరువు తగ్గాలనుకుంటున్నారా ? అయితే రాత్రిపూట రోటీ మంచిది. జీర్ణశక్తి బలహీనంగా ఉందా లేదా తేలికైన భోజనం కావాలనుకునేవారికి అన్నంమంచి ఎంపిక.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోటీ- అన్నం రెండూ రాత్రిపూట మంచివి. అది మీ ఆరోగ్యం, అవసరాన్ని బట్టి ఉంటుంది.

## ఆహారాలు కుక్కర్‌లో ఉడికించి తింటే.. కిడ్నీలు మటాష్! జాగ్రత్త మరీ..




వంట ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని కుక్కర్‌లో అన్ని రకాల ఆహారాలను వండటం సరైనది కాదు. అవును.. కుక్కర్‌లో కొన్ని ఆహార పదార్థాలను వండటం వల్ల వాటి పోషకాలు నాశనమవుతాయి. అలాంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. దాదాపు ప్రతి ఇంట్లోనూ ప్రెషర్ కుక్కర్లు వాడుతారు. అన్నం వండటం నుంచి సాంబారు తయారీ వరకు త్వరగా వంట పూర్తి చేయడానికి, సమయం, గ్యాస్ ఆదా చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. కానీ వంట ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని కుక్కర్‌లో అన్ని రకాల ఆహారాలను వండటం సరైనది కాదు. అవును.. కుక్కర్‌లో కొన్ని ఆహార పదార్థాలను వండటం వల్ల వాటి పోషకాలు నాశనమవుతాయి. అలాంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. అందువల్ల ఈ రకమైన ఆహారాలను ప్రెషర్ కుక్కర్‌లో వండకూడదు.సాధారణంగా చాలా మంది కుక్కర్‌లో బియ్యం వండుతారు. కానీ బియ్యాన్ని ఎప్పుడూ కుక్కర్‌లో వండకూడదు. ఎందుకంటే ఇలా కుక్కర్‌లో బియ్యం వండడం వల్ల ఆర్సెనిక్ అనే విష పదార్థం విడుదల అవుతుంది. ఇది మన ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఓపెన్ పాత్రలో మాత్రమే బియ్యం వండటం మంచిది. పాలకూర, మెంతులు, కొల్లార్డ్ ఆకుకూరలు వంటి ఆకుకూరలను ప్రెజర్ కుక్కర్‌లో ఉడికించడం వల్ల వాటి పోషకాలు నశించి, మూత్రపిండాల్లో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి వాటిని సాధారణ పాన్‌లో తక్కువ వేడి మీద ఉడికించడం మంచిది. బీన్స్‌లో లెక్టిన్ అనే సహజంగా లభించే టాక్సిన్ ఉంటుంది. ఇది సరిగ్గా ఉడికించకపోతే జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ఫుడ్ పాయిజనింగ్‌కు కూడా కారణమవుతుంది. అలాగే, ప్రెషర్ కుకింగ్ బీన్స్‌లోని లెక్టిన్‌ను వేగంగా విచ్ఛిన్నం చేస్తుంది. ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి ఈ కూరగాయలను ప్రెజర్ కుక్కర్‌లో ఉడికించడం మంచిది కాదు. ప్రెషర్ కుక్కర్‌లో పాలు మరిగించడం వల్ల దాని సహజ నిర్మాణం మారి అది పెరుగులా మారుతుంది. తద్వారా దాని పోషక విలువలు తగ్గుతాయి. పాలు మరిగించడానికి స్టీల్ లేదా నాన్-స్టిక్ పాన్ ఉత్తమం. టమోటాలు, చింతపండు లేదా పుల్లని పదార్థాలను ప్రెషర్ కుక్కర్‌లో ఉడికించడం వల్ల అవి ఆమ్లంగా మారతాయి. ఇది శరీరానికి హానికరం. కాబట్టి వాటిని స్టీల్ లేదా మట్టి పాత్రలో ఉడికించడం మంచిది. బీన్స్, కొన్ని ధాన్యాలు సహజ విష పదార్థాలను కలిగి ఉంటాయి. వీటిని ప్రెజర్ కుక్కర్‌లో పూర్తిగా తొలగించలేం. కాబట్టి, వాటిని రాత్రంతా నానబెట్టి ఆపై తక్కువ వేడి మీద ఓపెన్ పాత్రలో ఉడికించడం ఆరోగ్యకరమైనది.

# మటన్‌లోని ఈ పార్ట్ తింటే ఇక తిరుగుండదంతే



మేక మెదడు (మటన్ బ్రెయిన్) కూర బలహీనంగా ఉన్న పిల్లలకు, ఆపరేషన్ల నుండి కోలుకుంటున్న వారికి, కండరాల నిర్మాణానికి అద్భుతమైన పోషకాహారం. ఇందులో తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్, ప్రోటీన్ ఉంటాయి. రక్తం గడ్డకట్టకుండా చేసి, జ్ఞాపకశక్తిని పెంచుతుంది. నాన్ వెజ్ ప్రియులు మటన్ (మేక మాంసం) ను ఎంతో ఇష్టంగా తింటారు.. అయితే.. మేకలోని పలు భాగాలు.. ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉంటాయి.. ఒక్కో పార్ట్.. ఒక్కో ప్రయోజనాన్ని కలిగి ఉంటుంది.. మటన్ తిల్లి, తలకాయ, లివర్, పాయా అన్ని స్పెషలే.. అయితే.. మేక మెదడు కూడా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుంది.. మేక మెదడులో ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ః12, ఐరన్, భాస్వరం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి.. ఇవి మెదడు ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, రక్త ఉత్పత్తి, కండరాల బలానికి మేలు చేస్తాయి. కణాల మరమ్మత్తుకు సహాయపడటమే కాకుండా.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నాన్-వెజ్ ఆహారాన్ని ఇష్టపడేవారికి, ప్రత్యేకించి ఆరోగ్య ప్రయోజనాలను కోరుకునేవారికి మేక మెదడు కూర ఒక అద్భుతమైన ఎంపిక అని డైటీషియన్లు చెబుతున్నారు. ఈ వంటకం కేవలం రుచిని మాత్రమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా అందిస్తుంది. ముఖ్యంగా, ఎదుగుతున్న పిల్లలకు, శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి, ఇటీవల ఆపరేషన్ల నుండి లేదా గాయాల నుండి కోలుకుంటున్న వారికి, అలాగే కండరాల నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యాయామం చేసేవారికి ఈ కూర చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మేక మెదడులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్, ప్రోటీన్ వంటి ముఖ్యమైన పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ పదార్థాలు శరీరానికి శక్తిని అందించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు ఆరోగ్యానికి, హృదయ ఆరోగ్యానికి ఎంతో అవసరం. ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. తద్వారా రక్తహీనతను నివారిస్తుంది. ప్రోటీన్ కండరాల మరమ్మత్తుకు, పెరుగుదలకు కీలకం. అంతేకాకుండా, మేక మెదడు రక్తం గడ్డకట్టకుండా చేసి, శరీరంలో రక్త ప్రవాహాన్ని సక్రమంగా నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని కూడా పెంచుతుంది. తద్వారా ఆక్సిజన్ రవాణాను మెరుగుపరుస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచే గుణాలు కూడా దీనిలో ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే కొలెస్ట్రాల్, కొవ్వు ఎక్కువగా ఉండటం వల్ల గుండె జబ్బులు ఉన్నవారు మితంగా తీసుకోవాలి. ఈ రుచికరమైన కూరను తయారుచేయడానికి, ముందుగా తాజా మేక మెదళ్లను పసుపు, ఉప్పు వేసిన నీటిలో 2-3 నిమిషాలు ఉడికించి, శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత, నూనెలో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కరివేపాకు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాలి. శుభ్రం చేసిన మెదళ్లను వేసి, పసుపు, ఉప్పు, కారం కలిపి నిదానంగా వేయించుకోవాలి. లవంగాలు, దాల్చినచెక్క, యాలకులు, మరాఠీ మొగ్గ, అనాస పువ్వు, జీలకర్ర, ధనియాలు, గసగసాలతో తయారుచేసిన మసాలా పేస్ట్‌ను వేసి, తగినంత నీళ్లు పోసి ఉడికించాలి. మెదళ్లు మెత్తబడిన తర్వాత ముక్కలుగా కట్ చేసి, మూతపెట్టి పది నిమిషాలు ఉడికించి, చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేస్తే సరిపోతుంది..

## డ్రాగన్ కంట్రీలో జనాభా సంక్షోభం గణనీయంగా తగ్గిన సంతానోత్పత్తి



డ్రాగన్ కంట్రీ చైనాలో వరుసగా నాలుగో సంవత్సరం జననాల రేటు గణనీయంగా తగ్గింది. ఫలితంగా ఇది అక్కడ జనాభా సంక్షోభానికి దారితీస్తుందన్న ఆందోళన మొదలైంది. ఒకప్పుడు జనాభాలో ప్రపంచంలో అన్ని దేశాలకంటే చైనా టాప్ లో ఉండేది. కానీ గతేడాది జులై1 జనాభా లెక్కల ప్రకారం.. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశాల లిస్టులో భారత్ ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. చైనా రెండోస్థానానికి పడిపోయింది. 2022లో చైనా మొదటి స్థానంలో ఉండగా.. మూడేళ్లుగా రెండోస్థానంలోనే కొనసాగుతోంది. 2024లో నమోదైన జనాభా సంఖ్యతో పోలిస్తే 2025లో జననాల సంఖ్య 17 శాతం తక్కువగా నమోదైందని అక్కడి గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది అక్కడ జననాల సంఖ్య 79.2 లక్షలుగా నమోదయింది. ఆసియా ఖండంలో ఉన్న ఇతర దేశాలతో పోలిస్తే.. చైనాలో సంతానోత్పత్తి రేటు రోజురోజుకూ తగ్గుతోందని, ఇది దేశంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని చైనా ఆర్థిక రంగ నిపుణులు చెప్తున్నారు. చైనాలో పిల్లల్ని కనేందుకు జంటలు వెనుకాడుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం.. అక్కడి ప్రజల జీవన ఖర్చులు పెరగడమే. పిల్లల పెంపకం చాలా ఎక్స్పెన్సివ్ కావడంతో కనకపోవడమే మంచిదని భావిస్తున్నారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి 18 ఏళ్ల వరకూ చదువుకి, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు సరాసరి 76 వేల డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.69 లక్షలు ఖర్చవుతున్నట్లు ఒక అంచనా ఉంది. అందుకే పెళ్లిళ్లు చేసుకునేందుకు వెనుకాడుతున్నారు. పెళ్లయిన వాళ్లు పిల్లల్ని కనాలంటే ఖర్చు గురించి ఆలోచిస్తున్నారు. ఈ ఆలోచన ధోరణిని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే కండ్రోమ్స్, గర్భనిరోధక మాత్రలపై 13 శాతం పన్ను విధించింది. నర్సరీ నుంచి కిండర్ గార్టెన్స్ వరకూ, వృద్ధుల సంరక్షణ, వికలాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలు.. వంటివాటిపై ఈ ఏడాది జనవరి 1 నుంచి పన్నును మినహాయించింది.

## ప్రజల్లో పెరుగుతున్న పొట్టతో దేశానికి తీవ్ర నష్టం తప్పదట?

మీరు ఆఫీసులో గంటల తరబడి కూర్చుంటున్నారా..? మీ బరువు పెరుగుతోందా..? చిన్న వయసులోనే షుగర్ వచ్చిందా..? అయితే అలర్ట్..! ఇది కేవలం మీ ఇంట్లో సమస్య కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకే ఒక పెద్ద ముప్పు! అదేంటని ఆశ్చర్యపోతున్నారా..? అసలు లావు వల్ల దేశానికి ఇంత నష్టమా? మనం తినే తిండికి, దేశం డెవలప్‌మెంట్‌కి లింక్ ఏంటి? ప్రపంచాన్ని ఇప్పుడు రెండు దెయ్యాలు పట్టి పీడిస్తున్నాయి. ఒకటి ఊబకాయం.. రెండు డయాబెటిస్! ఈ జబ్బుల వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాదీ ఏకంగా 5 కోట్ల 40 లక్షల మంది పనికి దూరమవుతున్నారు. అంటే ఒక రకంగా ఒక చిన్న దేశ జనాభా మాయమైపోతున్నట్టే! ఇదే స్పీడ్‌లో వెళ్తే.. 2035 నాటికి ప్రపంచంలో సగం మంది జనాభా.. అవును సగం మంది.. ఓవర్ వెయిట్‌తో బాధపడతారట. దీనివల్ల ప్రపంచానికి ఏటా 4 ట్రిలియన్ డాలర్ల నష్టం వస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ?ఇక మన భారతదేశ పరిస్థితి చూస్తే భయమేస్తుంది. డయాబెటిస్ వల్ల ఎక్కువ నష్టపోతున్న దేశాల్లో మనది రెండో స్థానం. మన దేశం మీద పడుతున్న భారం ఎంతో తెలుసా? 1.6 ట్రిలియన్ డాలర్లు! మన దగ్గర చాలామందికి చిన్న వయసులోనే షుగర్ రావడం, ఆఫీసులకు సెలవులు పెట్టడం, లేదా త్వరగా రిటైర్ అయిపోవడం వల్ల.. కంపెనీలకు, దేశానికి కోట్లలో నష్టం వస్తోంది. ?కానీ.. ఇప్పుడే మేల్కొంటే లాభం కూడా గట్టిగానే ఉంటుంది! ప్రజల ఆరోగ్యం మీద రూపాయి ఖర్చు పెడితే.. భవిష్యత్తులో అది వంద రెట్లు తిరిగి ఇస్తుంది. అందరూ ఫిట్‌గా ఉంటే 2050 నాటికి ప్రపంచ ఎకానమీకి 11 ట్రిలియన్ డాలర్లు అదనంగా వచ్చి చేరతాయట. ఇప్పటికే అమెరికాలో కొత్త రకం మందులు (ఉఒఖ-1) వాడి ఒబేసిటీని 2శాతం తగ్గించారు. మనం కూడా ఆ దిశగా వెళ్లాల్సిన టైం వచ్చింది. ఫైనల్‌గా చెప్పేది ఒక్కటే.. కంపెనీలు, గవర్నమెంట్లు.. జబ్బు వచ్చాక మందులకు డబ్బులు ఇవ్వడం కాదు.. అసలు జబ్బు రాకుండా ముందే జాగ్రత్త పడాలి. పోషకాహారం, రెగ్యులర్ చెకప్స్ ముఖ్యం. ఎందుకంటే.. వర్కర్ ఫిట్‌గా ఉంటేనే.. దేశం హిట్ అవుతుంది! ఇది మన ఆర్థిక నిపుణులు చెబుతున్న అంచనాలు.

## 30 ఏళ్ల తర్వాత అకస్మాత్తుగా బరువు ఎందుకు పెరుగుతారు

30 సంవత్సరాల వయస్సు తర్వాత.. చాలా మందికి అకస్మాత్తుగా బరువు పెరగడం.. అలాగే అలసట, నీరసం లాంటివి పెరుగుతాయి. దీనికి ప్రధాన కారణం అవసరమైన విటమిన్లు లేకపోవడం కావచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. 30 ఏళ్ల తర్వాత చాలా మంది పురుషులు, మహిళలు అకస్మాత్తుగా బరువు పెరగడం.. నిరంతరం అలసటను అనుభవిస్తారు. గతంలో సులభంగా ఉండే పనులు ఇప్పుడు శ్రమతో కూడుకున్నవిగా.. అలసిపోయేలా చేసేవిగా అనిపిస్తాయి. ప్రజలు తరచుగా వృద్ధాప్యం, పని ఒత్తిడి లేదా మారుతున్న దినచర్యలు దీనికి కారణమని చెబుతారు. అయితే, చాలా సందర్భాలలో, ముఖ్యమైన విటమిన్లు లేకపోవడం ప్రధాన కారణం కావచ్చు.. దీనిని తరచుగా నిర్లక్ష్యం చేస్తారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. శరీరానికి తగినంత విటమిన్లు అందనప్పుడు.. దాని ప్రభావాలు క్రమంగా కనిపిస్తాయి. బరువు పెరగడం, శక్తి లేకపోవడం, బద్ధకం దీనికి సంకేతాలు కావచ్చు. ఈ లక్షణాలు రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేయడం ప్రారంభిస్తాయి. కాబట్టి, ఈ మార్పులను తేలికగా తీసుకోవడం తెలివైనది కాదు. శరీరంలో ఏ విటమిన్ లోపాలు బరువు పెరగడానికి, అలసటకు దారితీస్తాయి..? ఇంతలో, విటమిన్ ః12 శరీరానికి శక్తిని అందించడంలో, ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ః12 లోపం శక్తి ఉత్పత్తి తగ్గడానికి దారితీస్తుంది.. అలసట, బలహీనత, కార్యాచరణ తగ్గడానికి దారితీస్తుంది. ఈ రెండు విటమిన్లలో దీర్ఘకాలిక లోపాలు బరువు నియంత్రణను కష్టతరం చేస్తాయి.. ఇంకా తీవ్ర అలసటకు దారితీస్తాయి. విటమిన్ డి లోపాన్ని అధిగమించడానికి, ప్రతిరోజూ కొంత సమయం ఎండలో గడపడం ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, మీ ఆహారంలో పాలు, పెరుగు, బలవర్ధకమైన ఆహారాలను చేర్చుకోండి. విటమిన్ బి 12 కోసం, పాలు, పెరుగు, జున్ను, పప్పుధాన్యాలు, ఆకుపచ్చ కూరగాయలు, చేపలు, చికెన్, గుడ్లు, బలవర్ధకమైన ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోండి. అవసరమైతే, వైద్యుడి సలహాతో సప్లిమెంట్లను తీసుకోవచ్చు.

# మూడో టీ20 మ్యాచ్‌లోనూ వైభవ్ సూర్యవంశీకి దక్కని చోటు!

- టీమిండియా, ఆఫ్ఘనిస్థాన్ మధ్య మూడో టీ20
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆఫ్ఘన్
- ఇప్పటికే సిరీస్ గెలిచిన టీమిండియా
- ఢిల్లీలో నామమాత్రపు మ్యాచ్
- మరోసారి వైభవ్ సూర్యవంశీ రిజర్వ్ బెంచ్ కే పరిమితం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా చివరిదైన మూడో మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతోంది. ఈ నామమాత్రపు మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆఫ్ఘన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని టీమిండియా మొదట బ్యాటింగ్ చేయనుంది. ఇప్పటికే తొలి రెండు మ్యాచ్‌లలో ఘన విజయం సాధించిన భారత్, 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి ఆఫ్ఘన్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని పట్టుదలగా ఉంది. కాగా, టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఈ మ్యాచ్ లోనూ తుదిజట్టులో చోటు లభించలేదు. తొలి రెండు మ్యాచ్ లలో అతడ్ని ఆడించకపోడంతో, చివరిదైన నేటి నామమాత్రపు మ్యాచ్ లోనైనా అవకాశం ఇస్తారని భావించారు. కానీ టీమ్ మేనేజ్ మెంట్ జట్టు కూర్పును మార్చేందుకు ఇష్టపడకపోవడంతో ఈ టీనేజర్ రిజర్వ్ బెంచ్ కే పరిమితమయ్యాడు.కాగా, టాస్ గెలిచిన అనంతరం ఆఫ్ఘన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ మాట్లాడుతూ.. "గత రెండు మ్యాచ్‌ల్లోనూ మేం టాస్ గెలిస్తే బౌలింగే ఎంచుకోవాలనుకున్నాం, కానీ దురదృష్టవశాత్తూ టాస్ ఓడిపోయాం. ఈ పిచ్ బౌలర్లకు అనుకూలంగా కనిపిస్తోంది. మా బౌలింగ్ ప్రణాళికలను కచ్చితంగా అమలు చేస్తామని నమ్ముతున్నాం. భారత బ్యాటర్లపై ఒత్తిడి పెంచి, వారిని భారీ స్కోరు చేయకుండా కట్టడి చేయడమే మా లక్ష్యం. సిరీస్ ఓడిపోయినప్పటికీ, గత మ్యాచ్‌లలో చేసిన తప్పులను సమీక్షించుకున్నాం. ఈ మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన చేసి విజయంతో సిరీస్‌ను ముగించాలనుకుంటున్నాం" అని తెలిపాడు. జట్టులో రెండు మార్పులు చేసినట్లు, గుల్బాదిన్ నైబ్, నూర్ అహ్మద్ స్థానంలో అబ్దుల్లా అహ్మద్జాయ్, నూర్ ఉల్ రహ్మాన్ ఆడుతున్నారని చెప్పాడు.భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, "మేము టాస్ గెలిచినా మొదట బ్యాటింగ్ చేయాలనే అనుకున్నాం. ఇది మాకు ఒక మంచి సవాల్‌గా భావిస్తున్నాం. పరిస్థితులను సంక్లిష్టం చేసుకోకుండా, ప్రశాంతంగా ఆడటం ముఖ్యం" అని పేర్కొన్నాడు. ఈ మ్యాచ్ కోసం తుది జట్టులో ఒక మార్పు చేసినట్లు, అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో యశ్ ఠాకూర్ ఆడుతున్నాడని వివరించాడు.

**తుది జట్లు:**
భారత్: సంజూ శాంసన్(వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, యశ్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా. ఆఫ్ఘనిస్థాన్: ఇబ్రహీం జద్రాన్(కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్(వికెట్ కీపర్), సెదిఖుల్లా అటల్, అబ్దుల్లా అహ్మద్జాయ్, దర్విష్ రసూలీ, నూర్ ఉల్ రహ్మాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహమ్మద్ నబీ, రషీద్ ఖాన్, ముజీబ్ ఉర్ రహ్మాన్, ఫజల్‌హక్ ఫరూఖీ.

# విధ్వంసం సృష్టించిన అభిషేక్ శర్మ.. 30 బంతుల్లోనే సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా విరుచుకుపడ్డాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న మూడో టీ20లో బంతిని నలుమూలలా బాదుతూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆఫ్ఘన్ బౌలర్లపై విరుచుకుపడిన అభిషేక్, టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలోనే కళ్లు చెదిరే రేంజ్‌లో రికార్డు సెంచరీ నమోదు చేశాడు.

**30 బంతుల్లోనే వంద.. వరల్డ్ రికార్డ్ బద్దలు:**
మ్యాచ్ ఆరంభం నుంచే మోత మోగించిన అభిషేక్ శర్మ, ఆఫ్ఘనిస్థాన్ జట్టు బౌలర్లకు ఏమాత్రం కోలుకునే అవకాశం ఇవ్వలేదు. ఈ క్రమంలో కేవలం 30 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఇక తన ఇన్నింగ్స్‌లో ఏకంగా 9 భారీ సిక్సర్లు, 10 ఫోర్లతో గ్రౌండ్ అంతటా బౌండరీల సునామీ సృష్టించాడు.

**ఐసీసీ ఫుల్ మెంబర్స్ హిస్టరీలోనే ఫాస్టెస్ట్ సెంచరీ:**
ఈ విధ్వంసంతో అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అభిషేక్ శర్మ సరికొత్త ఆల్-టైమ్ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐసీసీ ఫుల్ మెంబర్ (పర్మనెంట్) జట్ల తరఫున టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ (ఫ్ఘురవర్ జవత్‌బతీఎ) నమోదు చేసిన బ్యాటర్‌గా అభిషేక్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. కాగా ఈ రికార్డు ఇప్పటి వరకు న్యూజిలాండ్ ప్లేయర్ అలెన్ (33 బంతుల్లో 100 పరుగులు) పేరుపై ఉండేది. కాగా ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లని చెడుగుడు ఆడుతూ అభిషేక్ చేసిన ఈ ఇన్‌సేన్ రాంపేజ్‌తో ఢిల్లీ స్టేడియం ఊగిపోయింది.

# వెస్టిండీస్‌తో భారత్ స్ట్రాంగెస్ట్ ప్లేయింగ్ XI ఇదే: మరీ ఆకిబ్ నబీకి గిల్ ఛాన్స్ దక్కేనా?





**హైదరాబాద్ పెన్ పవర్:** 2027 వన్డే ప్రపంచకప్ వేటలో భాగంగా వెస్టిండీస్‌తో జరిగబోయే మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు బీసీసీఐ బలమైన భారత స్క్వాడ్‌ను ప్రకటించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న టీమిండియాలో సీనియర్లు రీఎంట్రీ ఇవ్వగా, ఆసియా గేమ్స్ కారణంగా కొందరు స్టార్లకు స్థానం చోటు మాత్రం దక్కలేదు.

**హిట్‌మ్యాన్-కింగ్ ఈజ్ బ్యాక్:**
రోహిత్ కమ్‌బ్యాక్: లార్డ్స్ వన్డేలో అద్భుతమైన సెంచరీతో వన్డేల్లో తన సత్తా ఏంటో నిరూపించిన రోహిత్, యశస్వి జైస్వాల్‌ను పక్కన పెట్టి గిల్‌తో కలిసి ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు.

విరాట్ కోహ్లీ రాంపేజ్: వన్డే ఫార్మాట్ కింగ్ విరాట్ కోహ్లీ నంబర్-3లో దిగి విండీస్ బౌలర్లపై దండయాత్రకు రెడీ అయ్యాడు. గిల్, రోహిత్, కోహ్లీల టాప్ ఆర్డర్ భారత్‌కు కొండంత బలాన్ని ఇస్తోంది.

**శ్రేయస్ ఔట్.. రుతురాజ్ ఇన్:**
ఆసియా గేమ్స్ ఎఫెక్ట్: ఆసియా గేమ్స్ 2026 టీ20 జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండటంతో, అతడు ఈ వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇషాన్ కిషన్ కూడా ఆసియా గేమ్స్ బరిలోనే ఉన్నాడు.

లి రుతురాజ్ గోల్డెన్ ఛాన్స్: శ్రేయస్ లేకపోవడంతో మిడిల్ ఆర్డర్‌లో నంబర్-4 స్థానంలో రుతురాజ్ గైక్వాడ్‌కు బంఫర్ ఆఫర్ దక్కింది.

కీపర్‌గా కేఎల్ రాహుల్: మిడిల్ ఆర్డర్ లో జట్టుకు వెన్నుముక నిలిచిన కేఎల్ రాహుల్ ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్‌గా రాబోతుండగా, ధ్రువ్ జురెల్ బ్యాకప్‌గా ఎంపికయ్యాడు.

**హార్దిక్ లేకపోవడంతో నితీష్‌కే ప్రాధాన్యత:**
నితీష్ రెడ్డి హవా: ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయంతో జట్టుకు దూరమవ్వడంతో ఆంధ్రా కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి వన్డేల్లోనూ తన స్థానాన్ని ఖరారు చేసుకున్నాడు.

జడేజాకు లాస్ట్ ఛాన్స్: గత కొన్ని మ్యాచ్‌లుగా ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్న సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా మరోసారి తన ఫామ్ నిరూపించుకోవడానికి దక్కిన గోల్డెన్ ఛాన్స్.

**బుమ్రా లేకున్నా బౌలింగ్ పవర్ ఫుల్:**
ఆకిబ్ నబీ, నమన్ ధీర్ సర్ ప్రైజ్: లిస్ట్-ఏ క్రికెట్‌లో 56 వికెట్లతో పాటు 111 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయగల జమ్మూ కాశ్మీర్ స్టార్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీతో పాటు నమన్ ధీర్‌లు తొలిసారి భారత వన్డే జట్టుకు ఎంపికయ్యారు.

సిరాజ్ లీడర్‌షిప్: బుమ్రా గైర్హాజరీలో మహమ్మద్ సిరాజ్ పేస్ దళాన్ని నడిపించనుండగా, ప్రసిద్ధ్ కృష్ణ రెండో పేసర్‌గా బరిలోకి దిగనున్నాడు. ప్రధాన స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఫిక్స్.

**భారత్ జట్టు అంచనా:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ఆకిబ్ నబీ, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

# సీనియర్లకు డార్లింగ్ లైన్ క్లియర్ చేసినట్లే!







టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద పండుగ సీజన్ వచ్చిందంటే? బడా హీరోల సినిమాల విడుదల తేదీల పోటీ ఊపందుకుంటుంది. ముఖ్యంగా సంక్రాంతి బరిలో దిగేందుకు హీరోలంతా ఆసక్తి చూపిస్తారు. అయితే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న తాజా చిత్రం -ఫౌజీ- విడుదలపై ఫిలింనగర్ వర్గాల్లో ఆసక్తికర ప్రచారం సాగుతోంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి రేసులో కాకుండా జనవరి 26న గణతంత్ర దినోత్సవ కానుకగా విడుదల చేయడానికి చిత్రబృందం సమాయత్తమవుతోందనే వార్త హాట్ టాపిక్‌గా మారింది. ఈ నిర్ణయంతో సీనియర్ హీరోలకు సంక్రాంతి లైన్ క్లియర్ అయినట్లేనని చెప్పొచ్చు. పరిశ్రమలో సీనియర్ నటులపట్ల గౌరవం, మర్యాదలు ప్రదర్శించడంలో ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. అందుకే ఆయన్ని అంతా ఆప్యాయంగా డార్లింగ్ అని పిలుచుకుంటారు. గతంలో కూడా పలు సందర్భాల్లో సీనియర్ హీరోల సినిమాలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో తన చిత్రాల విడుదల తేదీలను సర్దుబాటు చేసుకున్న దాఖలాలు ఉన్నాయి. సీనియర్ల పట్ల తనకున్న అభిమానాన్ని మాటల్లోనే కాకుండా చేతల్లోనూ చూపుతానని ప్రభాస్ మరోసారి నిరూపిస్తున్నారు. పోటీ వాతావరణాన్ని నివారించి అందరి సినిమాలకూ మంచి థియేటర్లు లభించాలనే ఆలోచనతో డార్లింగ్ తీసుకుంటున్న నిర్ణయం పరిశ్రమలో ప్రశంసలు అందుకుంటోంది. తెలుగు పరిశ్రమకు సంక్రాంతి అనేది అత్యంత లాభదాయకమైన సీజన్. ఈ సమయంలో చిరంజీవి, బాలకృష్ణ వంటి అగ్ర సీనియర్ హీరోల సినిమాలు విడుదల కావడం ఆనవాయితీగా వస్తోంది. ఇలాంటి సమయంలో ప్రభాస్ లాంటి భారీ పాన్ ఇండియా స్టార్ సినిమా సంక్రాంతి బరిలో ఉంటే థియేటర్ల కేటాయింపు, కలెక్షన్ల విభజన విషయంలో తీవ్ర పోటీ నెలకొంటుంది. -ఫౌజీ- వంటి భారీ ప్రాజెక్ట్ పండుగ రేసు నుంచి ఎగ్జిట్ అయి జనవరి 26కు షిఫ్ట్ అవ్వడం వల్ల సీనియర్ హీరోల సినిమాలకు కావాల్సినంత స్పేస్ లభించడమే కాకుండా వసూళ్ల పరంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇదే సీజన్ లో యంగ్ హీరోల సినిమాలు కూడా పరిమితంగా రిలీజ్ అవుతంఆయి. వారికి కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. సీనియర్ హీరోల సినిమాలకు టికెట్ దొరకని అభిమానులు చిన్న సినిమాలను ఆదరించే అవకాశం ఉంటుంది. కంటెంట్ బాగుంటే గనుక సీనియర్లను మంచిని విజయాలు చిన్న సినిమాలు సాధిస్తోన్న సంగతి తెలిసిందే. -ఫౌజీ- చిత్ర కథాంశం దేశభక్తి నేపథ్యంతో కూడుకున్నదనే ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాకు జనవరి 26 (రిపబ్లిక్ డే) వీకెండ్ సరైన వేదికగా నిలుస్తుందని చెప్పొచ్చు. పండుగ హడావుడి ముగిసిన వెంటనే సోలో రిలీజ్ అడ్వాంటేజ్ సాధించడానికి ఈ ప్లాన్ ఉపకరిస్తుంది. కథకు సరిపోయే సరైన తేదీని ఎంచుకోవడంతో పాటు పరిశ్రమ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోవడం డార్లింగ్ వ్యక్తిత్వానికి నిదర్శనం.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965